

ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## మొదటి అధ్యాయము

## అర్జున విషాదయోగం..!

ధృతరాష్ట్ర ఉవాచ: -

ఓం ధర్మక్షేత్రే కురుక్షేత్రే
సమవేతా యుయుత్సవః ।
మామకాః పాణ్డవాశ్చైవ
కిమకుర్వత సంజయ! 1

**తాత్పర్యం:**

ధృతరాష్ట్రుడు ఇలా పలికెను ..ఓ సంజయా...నా వారైనా దుర్యోధనుడు..., పాండు పుత్రుడైన ధర్మరాజు యుద్ధము







చేయు కుతూహలములతో ధర్మ భూమియగు కురుక్షేత్ర
మున చేరి ఏమి చేసిరి

**సఞ్జయ ఉవాచ:-**

**ఓం దృష్ట్వా తు పాణ్డవానీకం**
**వ్యూఢం దుర్యోధనస్తదా ।**
**ఆచార్య ముపసంగమ్య**
**రాజా వచనమబ్రవీత్ ॥ 2**

సంజయుడు చెప్పుచున్నాడు:- మహారాజా!.. దుర్యోధను
డు వ్యూహకారముగా ఏర్పర్చిన పాండవ సైన్యాన్ని చూసి,
గురువగు ద్రోణాచార్యుల దగ్గరికి వెళ్లి ఇలా పలికెను..

**ఓం పశ్యైతాం పాణ్డుపుత్రాణా**
**మాచార్య! మహతీం చమూమ్ ।**





వ్యూఢాం ద్రుపదపుత్రేణ
తవ శిష్యేణ ధీమతా ॥ 3

ఓ ఆచార్య:- బుద్ధిమంతుడు, ద్రుపద పుత్రుడైన దృష్టద్యుమ్నుని చే వ్యూహాకారంగా ఏర్పరచబడిన పాండవుల గొప్ప సైన్యమును చూడుడు

ఓం అత్ర శూరా మహేష్వాసా
భీమార్జునసమా యుధి ।
యుయుధానో విరాటశ్చ
ద్రుపదశ్చ మహారథ: ॥ 4

పాండవ సైన్యంలో భీముడు అర్జునుడితో సమానమైన శూరులు ఉన్నారు. గొప్ప ధనస్సులు కూడా ధరించి ఉన్నారు. సాత్యకి విరాటరాజు మహారథుడైన ద్రుపదుడు ఇంకా





ఓం ధృష్టకేతు శ్చేకితాన:
కాశీరాజశ్చ వీర్యవాన్ ।
పురుజిత్కుంతిభోజశ్చ
శైబ్యశ్చ నరపుంగవ: ॥ 5

దృష్టకేతువు, చేకితానుడు బలవంతుడైన కాశీరాజు, పురుజిత్తు, కుంతీభోజుడు, పురుష శ్రేష్టుడైన శైబ్యుడు

ఓం యుధామన్యుశ్చ విక్రాంత
ఉత్తమౌజాశ్చ వీర్యవాన్ ।
సౌభద్రో ద్రౌపదేయాశ్చ
సర్వ ఏవ మహారథా: ॥ 6







బలవంతుడైన, యుధామన్యుడు, పరాక్రమంతుడైన, ఉత్తమౌజుడు, సుభద్ర కుమారుడు , ద్రౌపది కుమారులు, వీరందరూ మహారథులే

**ఓం అస్మాకం తు విశిష్టా యే**
**తాన్నిబోధ ద్విజోత్తమ!**
**నాయకా మమ సైన్యస్య**
**సంజ్ఞార్థం తాన్ బ్రవీమి తే ॥ 7**

బ్రాహ్మణోత్తమా! ఇక మన సైన్యములో గొప్పవాళ్లు, సేనా నాయకులు,ఎవరు కలరో వారిని నీకు తెలియజేయాలని చెబుతున్న వారిని కూడా గమనించు.

**ఓం భవాన్ భీష్మశ్చ కర్ణశ్చ**
**కృపశ్చ సమితింజయః ।**







**అశ్వత్థామా వికర్ణశ్చ**

**సౌమదత్తి స్తథైవ చ ॥ 8**

మీరు, భీష్ముడు, కర్ణుడు యుద్ధ విజేయుడు కృపా చార్యులు, అశ్వత్థామ, వికర్ణుడు, సోమ దత్తుని కొడుకు భూరి శ్రవుడు, ఇంకా వీళ్లే కాదు..

**ఓం అన్యే చ బహవశ్శూరా**

**మదర్థే త్యక్తజీవితాః ।**

**నానాశస్త్ర ప్రహరణా**

**స్సర్వే యుద్ధవిశారదాః ॥ 9**

వేరే వాళ్ళు చాలామంది నా కోసము జీవితములను పణం గాపెట్టి వచ్చి ఉన్నారు. యుద్ధసమర్థులై వివిధ శస్త్రాస్త్ర సన్నగ్ధులై ఉన్నారు.







ఓం అపర్యాప్తం తదస్మాకం
బలం భీష్మాభిరక్షితమ్ ।
పర్యాప్తం త్విదమేతేషాం
బలం భీమాభిరక్షితమ్ ॥ 10

అట్టి శూరులైన మన సైన్యము అపారము భీష్ముడు రక్షిస్తున్నాడు. ఇక పాండవుల సైన్యము చాలా పరిమితం దానిని భీముడు రక్షించుచున్నాడు.

ఓం అయనేషు చ సర్వేషు
యథాభాగమవస్థితాః ।
భీష్మమేవాభిరక్షన్తు
భవన్తస్సర్వ ఏవ హి ॥ 11







మీరందరునూ వ్యూహ మార్గమునందు మీకు నియమించబడిన స్థానముల నుండి భీష్ముణ్ణి సర్వవిధములా రక్షించుచుండవలయును.

**ఓం తస్య సంజనయన్ హర్షం**
**కురువృద్ధ: పితామహ: ।**
**సింహనాదం వినద్యోచ్చై**
**శ్శంఖం దధ్మౌ ప్రతాపవాన్ ॥12**

కురువృద్ధుడు పరాక్రమశాలి అగు భీష్మపితామహుడు దుర్యోధునిడికి ఉత్సాహం కలుగ జేయడం కొరకు పెద్దగా సింహధ్వని చేసి శంఖమును పూరించెను.

**ఓం తతశ్శంఖాశ్చ భేర్యశ్చ**
**పణవానకగోముఖా: ।**

**సహసైవాభ్యహన్యన్త**
**స శబ్దస్తుములోఽ భవత్॥13**

భీష్ముడు శంఖారావం చేసిన తరువాత కౌరవ సైన్య మందలి మిగిలిన వారందరూ శంఖములను,భేరులను, తప్పెట్లు మున్నగువానిని ఒకేసారి వెంటనే మ్రోగించారు. ఆ శబ్ధములచే దిక్కులు భయకరంగా ఉండెను.

**ఓం తతశ్శ్వేతైర్హయైర్యుక్తే**
**మహతి స్యందనే స్థితౌ ।**
**మాధవ: పాండవశ్చైవ**
**దివ్యౌ శంఖౌ ప్రదధ్మతు: ॥ 14**

ఆ తరువాత తెల్లని గుర్రములు కట్టిన రథములో

కూర్చొని ఉన్న శ్రీ కృష్ణుడు, అర్జునుడు ఇరువురు వారి వారి దివ్యము లగు శంఖములను గట్టిగా పూరించెను.

**ఓం పాంచజన్యం హృషీకేశో**
**దేవదత్తం ధనంజయ: ।**
**పౌండ్రం దధ్మౌ మహాశంఖం**
**భీమకర్మా వృకోదర: ॥ 15**

శ్రీకృష్ణుడు పాంచజన్యము అనే శంఖమును పూరించెను. దేవదత్తము అనే శంఖమును అర్జునుడు ఊదెను. ఇక భయంకర కార్యమును చేయు భీముడు పౌండ్రము అనే గొప్ప శంఖమును ఊదెను.

**ఓం అనన్తవిజయం రాజా**
**కుంతీపుత్రో యుధిష్ఠిర: ।**







**నకుల స్సహదేవశ్చ**

**సుఘోషమణిపుష్పకౌ ॥ 16**

కుంతీపుత్రుడు మహారాజు అయిన యుధిష్ఠిరుడు అనంత విజయమనే శంఖాన్ని పూరించెను. నకులుడు సుఘోషాన్ని, సహదేవుడు మణిపుష్పకాన్ని ఊదిరి.

**ఓం కాశ్యశ్చ పరమేష్వాస:**

**శిఖండీ చ మహారథ: ।**

**ధృష్టద్యుమ్నో విరాటశ్చ**

**సాత్యకిశ్చాపరాజిత: ॥ 17**

అలాగే గొప్ప ధనస్సును పట్టుకుని కాశీరాజు, మహారథుడు శిఖండి, దృష్టధ్యుమ్నుడు, విరాటుడు, పరాజయం తెలియని సాత్యకి.. ఇంకా

**ఓం ద్రుపదో ద్రౌపదేయాశ్చ**
**సర్వశః పృథివీపతే ! ।**
**సౌభద్రశ్చ మహాబాహుః**
**శంఖాన్ దధ్ముః పృథక్పృథక్ ॥18**

మహారాజా..! ధృపదరాజు, ద్రౌపది కుమారులు, గొప్ప భుజబలము గల అభిమన్యుడు అందరూ అంతటా ఎవరికి వారుగా తమతమ శంఖములను పూరించెను.

**ఓం స ఘోషో ధార్తరాష్ట్రాణాం**
**హృదయాని వ్యదారయత్ ।**
**నభశ్చ పృథివీం చైవ**
**తుములో వ్యనునాదయన్ ॥ 19**





పాండవులు శంఖాన్ని భయంకరంగా ఊదెను.ఆ శబ్దాలు భూమిని, ఆకాశాలను దద్దరిల్ల చేయుచు దుర్యోధనాదుల గుండెలలో దడ పుట్టించెను.

**ఓం అథ వ్యవస్థితాన్ దృష్ట్వా**
**ధార్తరాష్ట్రాన్ కపిధ్వజః ।**
**ప్రవృత్తే శస్త్రసంపాతే**
**ధనురుద్యమ్య పాండవః ॥ 20**

ధృతరాష్ట్ర మహారాజా..! ఆ తరువాత రణరంగమున ఆయుధములు ప్రయోగింపబడిపోవుచుండగా కపిధ్వజుడైన కపిరాజును పెట్టుకున్న అర్జునుడు కౌరవులను చూసి ధనస్సును చేబూని శ్రీ కృష్ణుడితో ఇలా పలికెను.

ఓం హృషీకేశం తదా వాక్యం
ఇదమాహ మహీపతే! ।
అర్జున ఉవాచ :-
సేవయోరుభయోర్మధ్యే
రథం స్థాపయ మేఽచ్యుత ! ॥21

ఓం యావదేతాన్ నిరిక్షేఽహం
యోద్ధుకామానవస్థితాన్ ।
కైర్మయా సహ యోద్ధవ్యం
అస్మిన్ రణసముద్యమే ॥ 22

అర్జునుడు చెప్పెను ..! ఓ కృష్ణా.. రెండు సేనల మధ్య నారథాన్ని ఉంచి నేను ఎవరితో యుద్ధం చేయాలో ..?







యుద్ధమునకు ఎవరెవరు సిద్ధంగా ఉన్నారో..? వాళ్ళను నేను చూసేటట్లు నా రథమును నిలబెట్టుము.

**ఓం యోత్స్యమానానవేక్షేఽహం**
**య ఏతేఽత్ర సమాగతా: ।**
**ధార్తరాష్ట్రస్య దుర్బుద్ధే:**
**యుద్ధే ప్రియచికీర్షవ: ॥ 23**

ఈ యుద్ధమున దుష్టబుద్ధిగల దుర్యోధనుడికి మేలు చేయాలని వచ్చిన యోధులు ఎవరో నేను చూసెదను.

**ఓం సంజయ ఉవాచ:-**
**ఏవముక్తో హృషీకేశో**
**గుడాకేశేవ భారత !**







**ఓం సేనయోరుభయోర్మధ్యే**
**స్థాపయిత్వా రథోత్తమమ్ ॥24**

సంజయుడు ఇలా పలికెను..! ఓ దృతరాష్ట్ర మహారాజా..! అర్జునుడు ఈ విధంగా చెప్పగా.. వెంటనే శ్రీకృష్ణుడు ఉత్తమమగు ఆ రథమును రెండు సేనల మధ్య ఉంచాడు.

**ఓం భీష్మద్రోణప్రముఖత:**
**సర్వేషాం చ మహీక్షితామ్ ।**
**ఉవాచ పార్థ ! పశ్యైతాన్**
**సమవేతాన్ కురూనితి ॥ 25**

భీష్ముడికి, ద్రోణుడికి మరియు రాజులకు ఎదురుగా రథాన్ని నిలిపి.., అర్జునా.. అక్కడ చేరియున్న కౌరవులను చూడుము అని చెప్పెను.







ఓం తత్రాపశ్యత్ స్థితాన్ పార్థ:
పితౄనథ పితామహాన్ ।
ఆచార్యాన్ మాతులాన్ భ్రాతౄన్
పుత్రాన్ పౌత్రాన్ సఖీం స్తథా ॥26

అర్జునుడు రెండు సేనలయందు నిలిచి ఉన్న తన తండ్రులనూ,తాతలనూ, గురువులనూ, మేనమామలనూ, అన్నదమ్ములనూ, కొడుకులనూ, మనమలనూ,స్నేహితులనూ, మామలనూ, మేలు చేయువారందరిని చూసెను.

ఓం శ్వశురాన్ సుహృదశ్చైవ
సేనయోరుభయోరపి ।
తాన్సమీక్ష్య స కౌన్తేయ:

**సర్వాన్ బంధూనవస్థితాన్ ॥ 27**

అర్జునుడు యుద్ధ భూమి నందు నిలబడి ఉన్న ఆ బంధువులందరిని చూసి.. అపారమైన కరుణతో చలించి పోయి బాధపడుతూ.. శ్రీ కృష్ణుడితో ఇలా చెప్తున్నాడు..

**ఓం కృపయా పరయాఽ ఽ విష్టో**

**విషీదన్నిదమబ్రవీత్ ॥**

**అర్జున ఉవాచ:-**

**దృష్ట్వేమం స్వజనం కృష్ణ! ।**

**యుయుత్సుం సముపస్థితమ్ ॥ 28**

**ఓం సీదన్తి మమ గాత్రాణి**

**ముఖం చ పరిశుష్యతి ।**







**వేపథుశ్చ శరీరే మే**
**రోమహర్షశ్చ జాయతే ॥ 29**

అర్జునుడు చెప్పెను.. ఓ కృష్ణా ! యుద్ధము చేయదలిచి వచ్చిన నా బంధువులను చూశాను. నా అవయవాలు పట్టు తప్పుతున్నాయి. నోరు ఎండిపోతున్నది. శరీరమందు వణుకు(దడ) పుట్టుచున్నది. గగుర్పాటు కలుగుతున్నది.

**ఓం గాండీవం స్రంసతే హస్తాత్**
**త్వక్ చైవ పరిదహ్యతే ।**
**న చ శక్నోమ్యవస్థాతుం**
**భ్రమతీవ చ మే మన: ॥ 30**

గాండీవం చేతి నుంచి జారిపోతున్నది. చర్మం మండి పోతున్నది. నిలబడలేక పోతున్నాను. నా మనస్సు(తల)







గిర్రున తిరుగుతున్నది.

**ఓం నిమిత్తాని చ పశ్యామి**
**విపరీతాని కేశవ ! ।**
**న చ శ్రేయోఽనుపశ్యామి**
**హత్వా స్వజనమహవే ॥ 31**

కేశవా! అపశకునాలు కనిపిస్తున్నాయి. యుద్ధంలో బంధువులను చంపిన తరువాత పొందే లాభమేమిటో (శ్రేయస్సు) నాకు కనిపించడం లేదు.

**ఓం న కాంక్షే విజయం కృష్ణ !**
**న చ రాజ్యం సుఖాని చ ।**
**కిం నో రాజ్యేన గోవింద !**







**కిం భోగైర్జీవితేన వా ॥ 32**

కృష్ణా..! నేను విజయమును గానీ.., రాజ్యమును గానీ.., సుఖమును గానీ కోరలేదు. రాజ్యముతో గానీ.., భోగములతోగానీ.., జీవితముతో గానీ మనకేం ప్రయోజనం..?

**ఓం యేషామర్థే కాంక్షితం నో**
**రాజ్యం భోగాస్సుఖాని చ ।**
**త ఇమే౽వస్థితా యుద్ధే**
**ప్రాణాంస్త్యక్త్వా ధనాని చ ॥ 33**

కృష్ణా..! ఎవరి కోసమైతే ఈ రాజ్యమును, భోగములను, సుఖములను కోరుచున్నామో.. వాళ్లే యుద్ధమున నిలబడి ఉన్నారు. ప్రాణాలను లెక్క చేయకుండా నిలిచి ఉన్నారు.







**ఓం ఆచార్యాః పితరః పుత్రాః**
**తథైవ చ పితామహాః ।**
**మాతులా శ్శ్వశురాః పౌత్రాః**
**స్యాలా స్సంబంధినస్తథా ॥ 34**

వాళ్ళెవరంటే.. గురువులు, తండ్రులు, కొడుకులు, తాతలు, మేనమామలు, మామలు, మనుమలు, బావలు, బావమరదులు, సంబంధులందరూ యుద్ధం చేయుటకే వచ్చారు.

**ఓం ఏతాన్న హన్తుమిచ్ఛామి**
**ఘ్నతోఽపి మధుసూధన ! ।**
**అపి త్రైలోక్యరాజ్యస్య**
**హేతోః కింను మహీకృతే ॥ 35**







ఓ కృష్ణా! వీరు నన్ను చంపటానికి వచ్చినవారైననూ, ముల్లోకాల రాజ్యాధిపత్యం కొరకైననూ.., వారిని నేను చంపలేను. ఇక భూలోక రాజ్యము కొరకు వేరుగా చంపుతానని చెప్పవలెనా..?

**ఓం నిహత్య ధార్తరాష్ట్రాన్నః**
**కా ప్రీతిస్స్యాజ్జనార్దన ! ।**
**పాపమేవాశ్రయేదస్మాన్**
**హత్వైతానాతతాయిన ॥ 36**

జనార్దనా..! దృతరాష్ట్రుడు బిడ్డలైన దుర్యోధనాదులను చంపితే మనకేం సుఖం..? వీరు పాపాత్ములు.., పాపాత్ములైన వారిని చంపుట వలన మనకూ పాపమే కలుగుతుంది.







ఓం తస్మాన్నార్హా వయం హన్తుం
ధార్తరాష్ట్రాన్స్వబాంధవాన్ ।
స్వజనం హి కథం హత్వా
సుఖినస్స్యామ మాధవ ! ॥ 37

మాధవా! మన బంధువులైన దుర్యోధనాదులను చంపటం నా వల్ల కాదు. మన వారిని చంపి.., మనం ఎలా సుఖించగలం?

ఓం యద్యప్యేతే న పశ్యన్తి
లోభోపహతచేతస: ।
కులక్షయకృతం దోషం
మిత్రద్రోహే చ పాతకమ్ ॥38

ఓ కృష్ణా! రాజ్యలోభముచే భ్రష్టచిత్తులైన దుర్యోధనాదుల





వంశనాశనము వలన కలిగే దోషమును, మిత్రద్రోహం వలన కలిగే పాపము వాళ్ళకు కనిపించకపోవచ్చు.

**ఓం కథం న జ్ఞేయమస్మాభి:**
**పాపాదస్మాన్నివర్తితుమ్ ।**
**కులక్షయకృతం దోషం**
**ప్రపశ్యద్భిర్జనార్దన! ॥ 39**

జనార్దనా ! కులము నశించుట వలన కలిగే దోషమేమిటో మనకు తెలుసు కదా! తెలిసినట్టి మనము ఈ పాపం నుంచి ఎందుకు తప్పించుకోకూడదు?

**ఓం కులక్షయే ప్రణశ్యన్తి**
**కులధర్మాస్సనాతనా: ।**







**ధర్మే నష్టే కులం కృత్స్నం**
**అధర్మో   భిభవత్యుత ॥ 40**

కులక్షయం జరిగితే, సనాతనంగా వస్తున్న కుల ధర్మాలు నశిస్తాయి. ధర్మం నశిస్తే.., కులమున అధర్మం ఆక్రమి స్తుంది కదా!

**ఓం అధర్మాభిభవాత్కృష్ణ !**
**ప్రదుష్యంతి కులస్త్రియః ।**
**స్త్రీషు దుష్టాసు వార్ష్ణేయ !**
**జాయతే వర్ణసంకరః ॥ 41**

కృష్ణా ! అధర్మం వ్యాప్తి చెందితే.. కులస్త్రీలు చెడిపోతారు. వీరు చెడిపోతే.., వర్ణ సంకరం జరుగుతుంది.







**ఓం సంకరో నరకాయైవ**

**కులఘ్నానాం కులస్య చ ।**

**పతన్తి పితరో హ్యేషాం**

**లుప్తపిండోదకక్రియా: ॥ 42**

వర్ణసంకరం వలన కులానికీ, కులభ్రష్టులకూ మిగిలేది నరకమే. వారి పితృదేవతలు శ్రాద్ధములు, తర్పనములు ( పిండములు ) లేని వారై, అధోగతిని పొందుతారు.

**ఓం దోషైరేతై: కులఘ్నానాం**

**వర్ణసంకరకారకై: ।**

**ఉత్సాద్యన్తే జాతిధర్మా:**

**కులధర్మాశ్చ శాశ్వతా: ॥ 43**







ఓ కృష్ణా! ఈ వర్ణసంకరానికి కారకులైన వ్యక్తుల దోషం వలన శాశ్వతమైన జాతిధర్మాలూ, కులధర్మాలూ నశించి పోతాయి.

**ఓం ఉత్సన్నకులధర్మాణాం**
**మనుష్యాణాం జనార్దన ! ।**
**నరకే నియతం వాసో**
**భవతీత్యనుశుశ్రుమ ॥ 44**

జనార్దనా ! కులధర్మాలు పాడు చేసిన మనుషులకునరకం తప్పనిసరి అని వింటున్నాము.

**ఓం అహో ! బత మహత్పాపం**
**కర్తుం వ్యవసితా వయమ్ ।**





**యద్రాజ్యసుఖలోభేన**

**హన్తుం స్వజనముద్యతా: ॥ 45**

రాజ్యసుఖముల ఆశచే మనము బంధువులను హతమార్చ డానికి (చంపడానికి) పూనుకుని, మహాపాపాలు చేయడా నికి సంసిద్ధమైతిమి కదా.

**ఓం యది మామప్రతీకారం**

**అశస్త్రం శస్త్రపాణయ: ।**

**ధార్తరాష్ట్రా రణే హన్యు :**

**తన్మే క్షేమతరం భవేత్ ॥ 46**

నేను వారిని ఎదరించను. ఆయుధాన్ని పట్టను. అయినా, దుర్యోధనాదులు ఆయుధాలను పట్టుకుని వస్తారా..?

యుద్ధంలో చంపుతారా..? అలాగే చంపని! అది నాకు మరింత క్షేమమే అగును.

**ఓం ఏవముక్త్వా உర్జునస్సంఖ్యే**
**రథోపస్థ ఉపావిశత్ ।**
**విసృజ్య సశరం చాపం**
**శోకసంవిగ్నమానసః ॥ 47**

సంజయుడు చెప్పెను! యుద్ధభూమిలో అర్జునుడు ఈ విధముగా చెప్పి, శోఖముతో కలతచెందిన చిత్తముకలవాడై ధనుర్బాణములను పారేసి, రథముపై చతికిలబడ్డాడు.







ఓం తత్సత్.. ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సు బ్రహ్మ విద్యాయాం యోగశాస్త్రే శ్రీకృష్ణార్జున సంవాదే అర్జున విషాదయోగోనామా ప్రథమో అధ్యాయ: ఈ విధంగా ఉపనిషత్తులు బ్రహ్మవిద్య, యోగశాస్త్రము, శ్రీ కృష్ణార్జున సంవాదమైన శ్రీ భగవాన్ గీత యందు అర్జున విషాదయోగము అనే మొదటి అధ్యాయం.



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమ:



# శ్రీ భగవాన్ గీత

## రెండవ అధ్యాయము

## సాంఖ్యయోగం..!

సఞ్జయ ఉవాచ :-

ఓం తం తథా కృపయాఽఽ విష్టం
అశ్రుపూర్ణాకులేక్షణమ్ ।
విషీదన్త మిదం వాక్యం 1 (48)
ఉవాచ మధుసూదన: ॥

సంజయుడు చెప్పెను: మహారాజా! ఆ ప్రకారముగా అర్జునుడు కనికరంతో కూడుకొని కంటనీరు పెట్టుకున్న వారై దు:ఖిస్తున్న అర్జునుడిని చూసి మధుసూదనుడు ఇలా చెప్పాడు







**శ్రీ భగవానువాచ :-**

**ఓం కుతస్త్వా కశ్మలమిదం**
**విషమే సముపస్థితమ్ ।**
**అనార్యజుష్ట మస్వర్గ్యం**
**అకీర్తికర మర్జున! ॥ 2 (49)**

ఓ అర్జునా! పామరులు చేయునదియు, స్వర్గానికి పనికి రానిది, అపకీర్తిని కలుగుజేయునది, ఈ మోహము ఈ విషమ సమయమున(యెడుదుడుకు సమయమున) నీకు ఎక్కడ నుంచి దాపురించినది?

**ఓం క్లైబ్యం మాస్మ గమః పార్థ!**
**నైతత్త్వయ్యుపపద్యతే ।**







**క్షుద్రం హృదయదౌర్బల్యం**
**త్యక్త్వోత్తిష్ఠ పరన్తప! ॥ 3 (50)**

ఓ పార్థ! అధైర్యం పడవద్దు. ఇది నీకు తగినది కాదు. నీచ మగు ఈ మనో హృదయ దుర్బలత్వాన్ని విడిచి, యుద్ధం చేయడానికి లే! లెమ్ము!

**అర్జున ఉవాచ :-**

**ఓం కథం భీష్మమహం సంఖ్యే**
**ద్రోణం చ మధుసూధన !**
**ఇషుభి: ప్రతియోత్స్యామి**
**పూజార్హావరిసూదన! ॥ 4 (51)**

అర్జునుడు చెప్పెను:– ఓ మధుసూదనా! పూజార్హులైన







భీష్ముడు, ద్రోణుడు ఇద్దరునూ పూజింప తగినవారు. వాళ్ళను నేను ఎలా ఎదిరించేది? కృష్ణా.. యుద్ధంలో వారిపై బాణాలు ఎలా వేయగలను?

**ఓం గురూనహత్వా హి మహానుభావాన్**
**శ్రేయో భోక్తుం భైక్ష్యమపీహ లోకే ।**
**హత్వార్థ కామాంస్తు గురూనిహైవ**
**భుఞ్జీయ భోగాన్ రుధిర ప్రదిగ్ధాన్ ॥**

**5 (52)**

కృష్ణా! మహానుభావులైన గురువులను చంపడం కన్నా ఈలోకమునందు భిక్షమెత్తుకుని భుజించడం మంచిది. వారిని చంపి వారి రక్తముతో తడిచిన ధన సంపదలనే ( కామ్యభోగములనే ) అనుభవించాల్సి ఉండును.







ఓం న చైతద్విద్మః కతరన్నో గరీయో
యద్వా జయేమ యది వా నో జయేయుః।
యానేవ హత్వా న జిజీవిషామః
తే  వస్థితాః ప్రముఖే ధార్తరాష్ట్రాః ॥

**6 (53)**

కృష్ణా! ఈ యుద్ధమున మనము ఉన్నాము, వాళ్ళూ ఉన్నారు. మనము జయిస్తామో, వారు జయిస్తారో తెలియదు. ఈ రెండింటిలో మనకేది శ్రేష్ఠమో కూడా తెలియదు. ఎవరిని చంపి మనము జీవించి ఉండలేమో అట్టి భీష్మాదులు యుద్ధమున మన ఎదుట నిలిచి ఉన్నారు.

ఓం కార్పణ్యదోషోపహతస్వభావః
పృచ్ఛామి త్వాం ధర్మసమ్మూఢచేతాః ।







**యచ్ఛ్రేయస్స్యాన్నిశ్చితం బ్రూహితన్మే**
**శిష్యస్తే ఽహం శాధి మాం త్వాం**
**ప్రపన్నమ్ ॥ 7 (54)**

నా మనస్సును దైన్యం ఆవరించింది. నా స్వభావమే చెడి పోయింది. ధర్మ నిర్ణయం చేసే శక్తిని నా మనస్సు కోల్పో యింది. కనుక నిన్ను అడుగుచున్నాను. నాకు కావల్సింది శ్రేయస్కరం. అది ఎలా సాధ్యమో నీవే నిశ్చయించి, ఖచ్చితంగా చెప్పాలి. కృష్ణా ,! నేను నీ శిష్యుడను.., నీవే నాకు దిక్కు(శరణ్యం). మీరు నన్ను శాసించండి.

**ఓం న హి ప్రపశ్యామి మమాపనుద్యాత్**
**యచ్ఛోకముచ్ఛోషణమింద్రియాణామ్**
**అవాప్య భూమావసపత్నమృద్ధం**







**రాజ్యం సురాణామపి చాధిపత్యమ్ ॥**

**8 (55)**

ఈ భూమండలమున శత్రువులు లేని సుసంపన్నమైన రాజ్యమునూ, దేవతలు యొక్క ఆధిపత్యమును పొంది కూడా, ఇంద్రియాలను బాధ పెట్టుచున్న ఈ నా దుఃఖమును ఏది పోగొట్టకలదో దానిని నేను తెలుసుకోలేక పోతున్నాను.

**సంజయ ఉవాచ:-**

**ఓం ఏవముక్త్వా హృషీకేశం**
**గుడాకేశః పరంతపః ।**
**న యోత్స్య ఇతి గోవిందం**
**ఉక్త్వా తూష్ణీం బభూవ హ ॥**

**9 (56)**





సంజయుడు చెప్పెను: ధృతరాష్ట్ర మహారాజా! ఈ విధ ముగా అర్జునుడు హృషీకేశవుడైన గోవిందుడితో పలికి యుద్ధం చేయనని చెప్పి ఊరకుండెను.

**ఓం తమువాచ హృషికేశ:**
**ప్రహసన్నివ భారత! ।**
**సేనయో రుభయోర్మధ్యే**
**విషీదన్త మిదం వచ: ॥ 10 (57)**

మహారాజా! రెండు సేనల మధ్య విలపించుచున్న అర్జును డిని చూసి శ్రీ కృష్ణుడు నవ్వుచున్నవాని వలె ఈ వాక్యమును పలికెను.

**ఓం అశోచ్యానన్వశోచస్త్వం**







**ప్రజ్ఞావాదాంశ్చ భాషసే :**

**గతాసూనగతాసూంశ్చ**

**నానుశోచన్తి పణ్డితాః ॥ 11 (58)**

ఓ అర్జునా! నీవు ఏడవకూడని వాళ్ళ కోసం ఏడుస్తున్నావు.., శోఖిస్తున్నావు.., పైగా బుద్ధి వాదముతో కూడిన పలుకులను పలుకుచున్నావు. పండితులగు వారు.. పోయిన వారి గురించి గానీ ఏడవరు. ఉన్నవాళ్ళ కోసం ఏడవరు.

**ఓం న త్వేవాహం జాతు నాసం**

**న త్వం నేమే జనాధిపాః ।**

**న చైవ న భవిష్యామః**

**సర్వే వయమతః పరమ్ ॥12 (59)**

పార్థ! నేను గానీ.., నీవు గానీ.., రాజులు గానీ ఒకప్పుడు లేని వారము కాము. ముందుకూడా లేకుండాపోవు వారము కాము.

**ఓం దేహినోఽస్మిన్ యథా దేహే**
**కౌమారం యౌవనం జరా ।**
**తథా దేహాంతర ప్రాప్తిః**
**ధీర స్తత్ర న ముహ్యతి ॥ 13 (60)**

జీవుడికి ఈ దేహములో బాల్యమూ, కౌమారమూ, యౌవనమూ, ముసలితనమూ ఏ విధంగా కలుగు చున్నవో అలాగే చనిపోయిన తరువాత మరియొక శరీరం పొందుట జరుగుతున్నాయి. కావున ఈ విషయ ములను పండితుడగు ధీరుడు ఎంత మాత్రమును మోహ మును పొందడు







(ఏడవుడు). అందుకే వారిని ధీరుడు అని పిలుస్తారు.

**ఓం మాత్రాస్పర్శాస్తు కౌంతేయ !**
**శీతోష్ణసుఖదు:ఖదా: ।**
**ఆగమాపాయినో నిత్యా:**
**తాం స్తితిక్షస్వ భారత ! ॥ 14 (61)**

ఓ అర్జునా! ఇంద్రియాలకు ఇంద్రియ విషయాలతో సంబంధం కలిగినప్పుడు శీతోష్ణాలు, సుఖ,దుఃఖాలూ కలుగుతాయి. అర్జునా.. అవి వస్తూ.. పోతూ ఉంటాయి. స్థిరంగా అవి ఉండవు. వాటిని నీవు ఓర్చుకోవాలి.

**యం హి న వ్యథయన్త్యేతే**
**పురుషం పురుషర్షభ !**

**ఓం సమదు:ఖసుఖం ధీరం**

**సో ఽమృతత్వాయ కల్పతే ॥**

**15 (62)**

పురుషశ్రేష్ఠుడైన ఓ అర్జునా! ఈ శబ్దస్పర్శాదులు ఎవరిని బాధింపవో, సుఖదుఃఖముల నందు సమభావం కలిగిన వాడు అట్టి ధీరుడే మోక్షమును పొందుటకు అర్హుడు.

**ఓం నాసతో విద్యతే భావో**

**నాభావో విద్యతే సత: ।**

**ఉభయోరపి దృష్టో ఽన్త:**

**త్వనయోస్తత్త్వదర్శిభి: ॥16 (63)**

అసత్యములై నశించునట్టి దేహాదులకు ఉనికి లేదు. సత్యమై







నట్టి ఆ ఆత్మకు లేమి లేదు. తత్వజ్ఞానులగు వారు ఈ రెండింటి యొక్క యథార్థ స్వరూపాన్ని తెలుసుకొని ఉన్నారు.

**ఓం అవినాశి తు తద్విద్ధి**
**యేన సర్వమిదం తతమ్ ।**
**వినాశ మవ్యయస్యాస్య**
**న కశ్చిత్కర్తుమర్హతి ॥ 17 (64)**

ఓ అర్జునా! ఈ సమస్త ప్రపంచము ఏదైతే వ్యాపించి ఉన్నదో.., అది నశించేది కాదు అన్నది అని తెలుసుకో! నశించని దానిని నాశనం చేసేవారు ఎవ్వరూ లేరు.

**ఓం అన్తవన్త ఇమే దేహా**
**నిత్యస్యోక్తాశ్శరీరిణః ।**

## అనాశినో౽ప్రమేయస్య
## తస్మాద్యుధ్యస్వ భారత ! ॥

**18 (65)**

ఓ అర్జునా! నిత్యుడు.., నాశరహితుడు.., అప్రమేయుడగు ఈ దేహి(ఆత్మ) యొక్క దేహములు నాశవంతములుగా కనపడుచున్నవి. కావున దేహమును గురించి కానీ.., ఆత్మను గురించి కానీ.., శోఖమును వదిలివేసి నీవు యుద్ధము చేయుము.

## ఓం య ఏనం వేత్తి హన్తారం
## యశ్చైనం మన్యతే హతమ్
## ఉభౌ తౌ న విజానీతో

నీకు విజయమును చేకూర్చునది సత్యము







**నాయం హన్తి న హన్యతే ॥**

**19 (66)**

ఎవరు ఈ ఆత్మను చంపువానినిగా ఎరుగునో..., ఎవడు చంపబడువానినిగా భావించునో..., వారిద్దరునూ వాస్తవమును తెలిసినవారు కారు. యథార్థముగాఈ ఆత్మ దేనిని చంపుటలేదు. దేని చేతను కూడా చంపబడుట లేదు.

**ఓం న జాయతే మ్రియతే వా కదాచిత్**

**నాయం భూత్వా భవితా వా న**

**భూయః ।**

**అజో నిత్యశ్శాశ్వతోఽయం పురాణో**

**న హన్యతే హన్యమానే శరీరే ॥**

**20 (67)**

ఈ ఆత్మ ఎన్నడూ పుట్టదు. మరణించదు.కొంతకాలం ఉండి ఆ తరువాత లేకుండా పోయేది కాదు. కొంతకాలం లేకుండా ఉండి.., ఆ తరువాత ఉండేది కాదు. ఆత్మ పుట్టుక లేనిది, మరణం లేనిది, పురాతనమైనది, నిత్యమైనది. కరిగేది కాదు. దేహము క్షీణిస్తున్నా.. ఆత్మ నశించదు.

**ఓం వేదావినాశినం నిత్యం**
**య ఏన మజమవ్యయమ్ ।**
**కథం స పురుష: పార్థ!**
**కం ఘాతయతి హన్తి కమ్ ॥**

**21 (68)**

ఓ పార్థా! ఆత్మ పుట్టేది కాదు. చచ్చేది కాదని, ఎప్పుడూ ఉండేదని తెలుసుకున్నవాడు ఎవరిని చంపిస్తాడు? ఎవరిని







చంపుతాడు?

**ఓం వాసాంసి జీర్ణాని యథా విహాయ**
**నవాని గృహ్ణాతి నరోఽపరాణి ।**
**తథా శరీరాణి విహాయ జీర్ణా**
**న్యన్యాని సంయాతి నవాని దేహీ ॥**

**22 (69)**

మానవుడు చినిగిపోయిన పాత వస్త్రాలను వదిలివేసి, మరొక వేరే నూతన వస్త్రాలను ధరిస్తారు కదా! అలాగే జీవుడు కూడా శిథిలమైన శరీరాలను వదిలివేసి మరొక కొత్త శరీరాలను ధరిస్తూ ఉంటారు.

**ఓం నైనం ఛిన్దన్తి శస్త్రాణి**
**నైనం దహతి పావకః ।**







**న చైనం క్లేదయన్త్యాపో**

**న శోషయతి మారుత: ॥ 23 (70)**

ఓ పార్థా ! ఈ ఆత్మను ఆయుధములు ఖండించలేవు! అగ్ని దహింపజేయదు! నీరు తడపజాలదు! గాలి ఎండింప పెట్ట లేదు!

**ఓం అచ్ఛేద్యోఽయమదాహ్యోఽయం**

**అక్లేద్యోఽశోష్య ఏవ చ ।**

**నిత్య స్సర్వగతస్థాణు:**

**అచలోఽయం సనాతన: ॥**

**24 (71)**

ఈ ఆత్మ ఖండింపబడదు. దహింపబడదు. తడుపబడదు. ఎండింపబడదు. ఆత్మ నిత్యమైనది. సర్వ వ్యాప్తి(అంతట





వ్యాప్తించి యున్నది) సుస్థిరమైనది! చలనం లేనిది. సనాతనమైనది (పురాతనమైనది)

**ఓం అవ్యక్తోఽయ మచిన్త్యోఽయం**
**అవికార్యోఽయ ముచ్యతే ।**
**తస్మాదేవం విదిత్వైనం**
**నానుశోచితు మర్హసి ॥ 25 (72)**

ఓ పార్థా! ఈ ఆత్మ ఇంద్రియములకు గోచరము కానిది! మనస్సు చేత చింతింప సఖ్యము కానిది. వికారములు బొందిప తగని వాడు. కావున ఈ ప్రకారముగా తెలుసు కొని నీవు దు:ఖింప తగదు.

**ఓం అథ చైనం నిత్యజాతం**
**నిత్యం వా మన్యసే మృతమ్ ।**

**తథా ఽపి త్వం మహాబాహో!**
**నైవం శోచితుమర్హసి ॥ 26 (73)**

అర్జునా! ఆత్మ ఎప్పుడూ పుడుతుందని, చస్తూ ఉంటుందని భావిస్తున్నావా? ఆ విధంగా చూసినా నీవు దు:ఖింప నవసరం లేదు.

**ఓం జాతస్య హి ధ్రువో మృత్యు:**
**ధ్రువం జన్మ మృతస్య చ!**
**తస్మాదపరిహార్యే ఽర్థే**
**న త్వం శోచితు మర్హసి ॥**
**27 (74)**







పుట్టిన వాడికి చావు తప్పదు. చచ్చిన వాడికి పుట్టుక తప్పదు. తప్పనిసరి అగు ఆ విషయమున నీవు ఇక శోకించుట తగదు.

**ఓం అవ్యక్తాదీని భూతాని**
**వ్యక్తమధ్యాని భారత !**
**అవ్యక్తానిధనాన్యేవ**
**తత్ర కా పరిదేవవా ॥ 28 (75)**

ఓ అర్జునా! సర్వప్రాణుల శరీరాలు మొదట్లో లేవు. మధ్యలో కనిపిస్తున్నాయి. గతించిన తరువాత మళ్లీ లేకుండా పోతాయి. అలాంటి విషయంలో దు:ఖ పడవల సిన పని ఏముంది?





**ఓం ఆశ్చర్యవత్పశ్యతి కశ్చిదేనం**
**ఆశ్చర్యవద్వదతి తథైవ చాన్య: ।**
**ఆశ్చర్యవచ్చైన మన్యశ్శృణోతి**
**శ్రుత్వాప్యేనం వేద న చైవ కశ్చిత్ ॥**

**29 (76)**

ఆత్మను ఒకరు ఆశ్చర్యంగా చూస్తారు., మరొకరు చిత్రంగా చెబుతారు., ఇంకొకరు విచిత్రంగా వింటారు!
ఇంకొకడు ఎంత విన్నా అప్పుడే తెలుసుకోలేడు.

**ఓం దేహీ నిత్యమవధ్యోఽయం**
**దేహే సర్వస్య భారత! ।**
**తస్మాత్సర్వాణి భూతాని**







**న త్వం శోచితు మర్హసి ॥**
**30 (77)**

అర్జునా! సర్వ శరీరాల్లో ఉన్న ఆత్మ ఎప్పుడూ చంప బడదు. కనుక ఏ ప్రాణిని గూర్చి నీవు దు:ఖింప పనిలేదు.

**ఓం స్వధర్మమపి చావేక్ష్య**
**న వికమ్పితు మర్హసి ।**
**ధర్మ్యాద్ధి యుద్ధాచ్ఛ్రేయోఽన్యత్**
**క్షత్రియస్య న విద్యతే ॥ 31 (78)**

అర్జునా! నీ స్వధర్మము యుద్ధం చేయడం క్షత్రియుడు యొక్క ధర్మం. ఇలా చూసినా యుద్ధం కన్నా నీకు శ్రేయ స్కరమైనది మరొకటి లేదు.

**ఓం యదృచ్ఛయా చోపపన్నం**
**స్వర్గద్వారమపావృతమ్ !**
**సుఖిన: క్షత్రియా: పార్థ!**
**లభన్తే యుద్ధమీదృశమ్ ॥**
**32 (79)**

పార్థా! యుద్ధమును నీవు కోరుకోలేదు. యాధృచ్ఛికంగా లభించినట్టిది. దీని వలన స్వర్గద్వారాలు తెరవబడుతాయి. ఈ యుద్ధమును ఏ క్షత్రియులు పొందుతారో వారు ధన్యులు కదా!

**ఓం అథ చేత్త్వమిమం ధర్మ్యం**
**సంగ్రామం న కరిష్యసి ।**





**తత స్స్వధర్మం కీర్తిం చ**

**హిత్వా పాపమవాప్స్యసి ॥**

**33 (80)**

అర్జునా! ధర్మయుక్తమైన ఈ యుద్ధం చేయకుండా ఉంటే, దానిచే నీవు స్వధర్మమును విడిచిన వాడివై కీర్తిని పోగొట్టు కొని.., పాపమును పొందుతావు.

**ఓం అకీర్తిం చాపి భూతాని**

**కథయిష్యన్తి తేఽవ్యయామ్ ।**

**సంభావితస్య చాకీర్తి:**

**మరణాదతిరిచ్యతే ॥ 34 (81)**

ప్రజలు నీ అపకీర్తిని చాలా కాలం పాటు చెప్పుకుంటారు.





గౌరవముగా బ్రతికిన వారికి అపకీర్తి చావుకంటే అధికమైనది!

**ఓం భయాద్రణాదుపరతం**
**మంస్యన్తే త్వాం మహారథా: ।**
**యేషాం చ త్వం బహుమతో**
**భూత్వా యాస్యసి లాఘవమ్ ॥**
**35 (82)**

మహారథులు అందరూ పూర్వము నిన్ను ఎంతగానో ఘనంగా గౌరవించారు. వారు ఇప్పుడు చులకన చేసి భయంచే యుద్ధము నుంచి మరలిన వానిగా నిన్ను భావిస్తారు.

**అవాచ్యవాదాంశ్చ బహూన్**
**వదిష్యన్తి తవాహితా: ।**





**నిన్దన్త స్తవ సామర్థ్యం**
**తతో దు:ఖతరం ను కిమ్ ॥**

**36 (83)**

అర్జునా! నువ్వంటే గిట్టని వాళ్ళు నీ యొక్క సామర్థ్యాన్ని నిందిస్తూ.., దూషిస్తూ.. పెక్కు దుర్భాషణములు పలుకుతారు. దానిని మించిన దు:ఖము ఏమి కలదు?

**ఓం హతో వా ప్రాప్స్యసే స్వర్గం**
**జిత్వా వా భోక్ష్యసే మహీమ్ ।**
**తస్మాదుత్తిష్ఠ కౌన్తేయ!**
**యుద్ధాయ కృతనిశ్చయ: ॥**

**37 (84)**







అర్జునా ! ఈ యుద్ధంలో శత్రువులచే చంపబడినచో స్వర్గం పొందుతావు. అదే జయించావా.. భూమండలాన్ని పాలిస్తావు. ఈ ప్రకారముగా రెండు విధముల మేలేకదా! కావున లే.. యుద్ధమునకు సంసిద్ధుడవు కా!

**ఓం సుఖదు:ఖే సమే కృత్వా**
**లాభాలాభౌ జయాజయౌ !**
**తతో యుద్ధాయ యుజ్యస్వ**
**నైవం పాప మవాప్స్యసి ॥**

**38 (85)**

సుఖదుఃఖములందునూ, లాభనష్టములందునూ, జయాప జయ ములందునూ, సమబుద్ధి కలిగి యుద్ధమునకు సంసిద్ధుడవుకమ్ము. ఇలా చేస్తే నీవు పాపమును పొందకుండా

ఉంటావు.

**ఓం ఏషాఽభిహితా సాంఖ్యే**
**బుద్ధిర్యోగే త్విమాం శృణు ।**
**బుద్ధ్యా యుక్తో యయా పార్థ !**
**కర్మబన్ధం ప్రహాస్యసి ॥39 (86)**

పార్థా! పరమార్థ తత్వజ్ఞానాన్ని సాంఖ్యము అంటారు. ఈ విషయాన్ని ఇంత వరకు చెప్పాను. ఇక కర్మయోగ విషయాన్ని చెపుతాను విను. ఈ యోగశాస్త్ర జ్ఞానము చేత నీవు కర్మ బంధం నుంచి విడిపడతావు. కావున శ్రద్ధతో ఆలకింపుము.

**ఓం నేహాభిక్రమనాశోఽస్తి**
**ప్రత్యవాయో న విద్యతే ।**





**స్వల్పమప్యస్య ధర్మస్య**
**త్రాయతే మహతో భయాత్ ॥**
**40 (87)**

అర్జునా! కర్మలలో దోషాలు ఉంటాయి. ప్రారంభించిన పని పాడైపోవచ్చు. దీనిని అభిక్రమనాశ దోషము అంటారు. ఫలితాలు విరుద్ధంగా కూడా రావచ్చు. దీనిని ప్రత్యవాయ దోషము అంటారు. . ధర్మరూపమైన ఈ యోగాన్ని స్వల్పంగా ఆచరించినా.., గొప్ప భయము నుండి రక్షింపబడతావు.

**ఓం వ్యవసాయాత్మికా బుద్ధి:**
**ఏకేహ కురునన్దన! ।**
**బహుశాఖా హ్యనన్తాశ్చ**

**బుద్ధయో౽వ్యవసాయినామ్ ॥**
**41 (88)**

అర్జునా! ఈ కర్మయోగం అనుష్ఠానమున నిశ్చయమైన బుద్ధి ఒక్కటే. నిశ్చయములేని వారి యొక్క బుద్ధులు బహు విధములుగా, అనంతములుగా ఉంటాయి.

**ఓం యామిమాం పుష్పితాం వాచం**
**ప్రవదన్త్యవిపశ్చితః ।**
**వేదవాదరతాః పార్థ!**
**నాన్యదస్తీతి వాదినః ॥ 42 (89)**

అర్జునా! అవిపశ్చితులు అనగా అవివేకులు. వీరికి వేదము చెప్పిన సకామ కర్మములనందే ప్రీతి( ఇష్టం )! ఫలభోగ ము లనందే ఆసక్తి. స్వర్గాన్ని మించినది మరొకటి లేదని

పుష్పములను పరిచినట్లుగా ఆకర్షణీయంగా(రమణీయంగా) వాదిస్తూ ఉంటారు.

**ఓం కామాత్మాన: స్వర్గపరా**
**జన్మకర్మ ఫలప్రదామ్ ।**
**క్రియావిశేషబహులాం**
**భోగైశ్వర్యగతిం ప్రతి ॥ 43 (90)**

మనస్సునిండా కోరికలే ఉంటాయి. స్వర్గమునందే వారికి ఎక్కువ కోరిక. భోగాలు సంపదలు పొందే మార్గాన్ని చెబుతూ ఉంటారు. క్రియా కలాపాలతో కూడి ఉంటారు. అవి జన్మ అనే కర్మ ఫలాన్ని అందిస్తాయి.

**ఓం భోగైశ్వర్య ప్రసక్తానాం**
**తయాఽపహృతచేతసామ్ ।**







వ్యవసాయాత్మికా బుద్ధి:
సమాధౌ న విధీయతే ॥

**44 (91)**

అర్జునా! భోగమునందు, ఐశ్వర్యమునందు ఆసక్తులైన అవివేకులు తియ్యని మాటలకు ఆకర్షితులై కొందరు బుద్ధిని జారవిడుచుకుంటారు. అలాంటి వారికి నిశ్చలమైన బుద్ధి ఉండదు. సమాధి స్థితి (దైవధ్యానం) నందు నిలబడదు.

ఓం త్రైగుణ్యవిషయా వేదా
నిస్త్రైగుణ్యో భవార్జున!
నిర్ద్వంద్వో నిత్యసత్త్వస్థో
నిర్యోగక్షేమ ఆత్మవాన్ ॥

**45 (92)**







ఓ అర్జునా! వేదములు త్రిగుణాత్మకములగు విషయముల
ను తెలుపుచున్నవి. నీవు త్రిగుణముల నుండి వదిలినవా
డువునూ, బంధములను లేనివాడవునూ, నిత్య శుద్ధసత్వ
ము ఆచరించిన వాడవునూ యోగక్షేమముల దృష్టి లేని
వాడవును ఆత్మజ్ఞానివికమ్ము!

**ఓం యావానర్థ ఉదపానే**
**సర్వతస్సంప్లుతోదకే ।**
**తావాన్ సర్వేషు వేదేషు**
**బ్రాహ్మణస్య విజానతః ॥**

**46 (93)**

చెరువు, బావి యందు మనకు ఎంత ప్రయోజనము కలుగు
తుందో అంతటా పొంగిపొరలుతున్న జలాశయంలో అంతే

ప్రయోజనం కలుగుతుంది. అలాగే వేదోక్తకర్మల వలన ఫలం లభిస్తుందో పరమార్థం తెలిసిన బ్రహ్మనిష్ఠునకు అదే ఫలం లభిస్తుంది.

**ఓం కర్మణ్యేవాధికారస్తే**
**మా ఫలేషు కదాచన ।**
**మా కర్మఫలహేతుర్భూః**
**మా తే సఙ్గోఽస్త్వకర్మణి ॥**

**47 (94)**

అర్జునా! నీకు కర్మలు చేయుట యందే అధికారం కలదు. ఫలమును ఆశించుటయందు ఏనాడును నీకు అధికారం లేదు. కర్మఫలాలకు కారణం కావద్దు. అలాగని కర్మలను మానివేయడానికి చూడకు.







**ఓం యోగస్థ: కురు కర్మాణి**
**సఙ్గం త్యక్త్వా ధనంజయ ! ।**
**సిద్ధ్యసిద్ధ్యోస్సమో భూత్వా**
**సమత్వం యోగ ఉచ్యతే ॥**
**48 (95)**

ఓ అర్జునా! యోగనిష్ఠలో ఉండి కర్మలను ఆచరించి..,ఫలాసక్తిని విడిచిపెట్టి, ఫలము సిద్ధించినా.., సిద్ధించకపోయినా సమబుద్ధితో ఉండు. సమత్వమే యోగము అనుబడును.

**ఓం దూరేణ హ్యవరం కర్మ**
**బుద్ధి యోగాద్ధనంజయ! ।**
**బుద్ధౌ శరణ మన్విచ్ఛ**
**కృపణా: ఫలహేతవ: ॥ 49 (96)**







ఓ అర్జునా! ఫలాపేక్షతో చేసే కర్మ బుద్ధియోగముకంటే చాలా తక్కువే. కనుక బుద్ధి యోగాన్ని ఆశ్రయించు. ఫలాసక్తి కలవారు ధీనులు (అల్పులు)

**ఓం బుద్ధియుక్తో జహాతీహ**
**ఉభే సుకృతదుష్కృతే ।**
**తస్మాద్యోగాయ యుజ్యస్వ**
**యోగ: కర్మసు కౌశలమ్ ॥**

**50 (97)**

సమబుద్ధి కలవారు పుణ్యపాపములను రెండింటినీ ఈ జన్మయందే తొలగించుకొనుచున్నారు. కావున ఇట్టి సమత్వ బుద్ధితో యోగానికి సిద్ధంకా! కర్మలలో కుశలత్వమే (నేర్పరి తనమే) యోగము అనబడును.





**ఓం కర్మజం బుద్ధియుక్తా హి**

**ఫలం త్యక్త్వా మనీషిణః ।**

**జన్మబన్ధవినిర్ముక్తాః**

**పదం గచ్ఛ న్త్యనామయమ్ ॥**

**51 (98)**

అర్జునా! సమత్వబుద్ధికలిగిన వివేకవంతులు కర్మలు ఆచరించిన వాని ఫలాలను త్యజిస్తారు. జన్మబంధముల నుండి విడిపడతారు. దుఃఖ రహితమైన మోక్షపదవిని పొందగలుగుతారు.

**ఓం యదా తే మోహకలిలం**

**బుద్ధిర్వ్యతితరిష్యతి ।**

**తదా గంతాసి నిర్వేదం**

## శ్రోతవ్యస్య శ్రుతస్య చ ॥

**52 (99)**

ఓ అర్జునా! నీ బుద్ధి మోహ కాలుష్యాన్ని దాటివేయాలి. అప్పుడు వినవల్సినదానిని గూర్చి, వినినదాని గూర్చి నీకు విరక్తి కలుగుతుంది.

## ఓం శ్రుతివిప్రతిపన్నా తే
## యదా స్థాస్యతి నిశ్చలా ।
## సమాధావచలా బుద్ధి:
## తదా యోగమవాప్స్యసి ॥

**53 (100)**

అనేక విధములుగా శ్రవణాదులచే కలత చెందియున్న నీ బుద్ధి ఎప్పుడూ చలించకుండా పరమాత్మ ధ్యానం నందు







స్థిరముగా నిలిచివుండు నో అప్పుడే యోగాన్ని (ఆత్మ సాక్ష్యాత్కారం ను) పొందగలవు.

**ఓం స్థితప్రజ్ఞస్య కా భాషా**
**సమాధిస్థస్య కేశవ ! ।**
**స్థితధీః కిం ప్రభాషేత**
**కిమాసీత వ్రజేత కిమ్ ॥**

**54 (101)**

అర్జునుడు అడిగెను.. ఓ కేశవా! సమాధినందున్న స్థితప్రజ్ఞుడగు జీవనముక్తుడి లక్షణాలేమిటి? అతను ఎట్లు మాట్లాడును? ఏ రీతిగా ఉండును? ఎట్లు సంచరించును?

**ఓం ప్రజహాతి యదా కామాన్**
**సర్వాన్పార్థ! మనోగతాన్ ।**







**ఆత్మన్యేవాత్మనా తుష్టః**

**స్థితప్రజ్ఞ స్తదోచ్యతే ॥ 55 (102)**

శ్రీభగవానుడు చెప్పెను: అర్జునా.. మనసులోని కోరికలన్ని టినీసంపూర్ణంగా విడిచిపెట్టి ఉంటారు. తనలోనే తనతో సంతోషిస్తూ ఉంటాడు. అతడే స్థితప్రజ్ఞుడని చెప్పబడును.

**ఓం దుఃఖేష్వనుద్విగ్నమనాః**

**సుఖేషు విగతస్పృహః ।**

**వీతరాగ భయక్రోధః**

**స్థితధీర్మునిరుచ్యతే ॥ 56 (103)**

అతని మనస్సు దుఃఖముల నందు కలత చెందదు. సుఖము లనందు తృప్తి చెందదు(ఉండదు.) అనురాగమూ, భయ







మూ లేనివాడు. అట్టి మననశీలుడే స్థితప్రజ్ఞుడు అని అనబడును.

**ఓం యస్సర్వత్రానభిస్నేహః**
**తత్తత్ప్రాప్య శుభాశుభమ్ ।**
**నాభినన్దతి న ద్వేష్టి**
**తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 57 (104)**

ఓ అర్జునా! అతడికి దేనితోనూ సంబంధంలేదు. శుభాన్ని పొంది సంతోషించడు. అశుభాన్ని పొంది ద్వేషించడు. అతడి జ్ఞానము స్థిరమైనది అగును.

**ఓం యదా సంహరతే చాయం**
**కూర్మో ఽ జ్ఞానీవ సర్వశః ।**





ఇన్ద్రియాణీన్ద్రియార్థేభ్య:
తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 58 (105)

తాబేలు తన అంగములను లోపలికి ముడుచుకుంటుంది కదా! అలాగే స్థితప్రజ్ఞుడు తన ఇంద్రియాలను విషయాల నుంచి వెనక్కిలాగేసుకుంటాడు. అతని జ్ఞానము స్థిరమైనది అగును.

ఓం విషయా వినివర్తన్తే
నిరాహారస్య దేహిన: ।
రసవర్జం రసోఽప్యస్య
పరం దృష్ట్వా నివర్తతే ॥ 59 (106)

విషయాలను స్వీకరించకుండా ఉన్న జీవునకు విషయా





లు దూరం అవుతున్నా యే గానీ (తొలుగుచున్నవే గానీ) వాటి యందు రాగము ( వాసన ) పోవుట లేదు. పరమాత్మను దర్శించినచో విషయములతోపాటు ఆ రాగము కూడా తొలిగిపోవుచున్నది.

**ఓం యతతో హ్యపి కౌన్తేయ!**
**పురుషస్య విపశ్చితః ।**
**ఇన్ద్రియాణి ప్రమాథీని**
**హరన్తి ప్రసభం మనః ॥**

**60 (107)**

ఓ కౌంతేయా! విద్వాంసుడైన పురుషుడు తీవ్రంగా ప్రయత్నిస్తూనే ఉంటాడు. అయినా క్షోభను కలిగించే ఇంద్రియములు మనస్సును బలవంతంగా లాక్కొని పోవుచుండెను.







ఓం తాని సర్వాణి సంయమ్య
యుక్త ఆసీత మత్పర: ।
వశే హి యస్యేన్ద్రియాణి
తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥

**61 (108)**

ఇంద్రియాలన్నింటినీ నిగ్రహించాలి. ఏకాగ్రబుద్ధి కలిగి ఉండాలి. నాయందే ఆసక్తి కలిగిన వాడై ఉండాలి. ఇంద్రియాలు ఎవరికి వశపడుతాయో వారి యొక్క జ్ఞానమే సుస్థిరమైనది.

ఓం ధ్యాయతో విషయాన్పుంస:
సంగ స్తేషూపజాయతే ।
సంగాత్సంజాయతే కామ:





**కామాత్క్రోధోఽభిజాయతే ॥**
**62 (109)**

ఓ అర్జునా! మనుజుడు విషయాలను అదేపనిగా చింతిస్తూ ఉంటే వాటి యందు మనిషికి కోరిక (ఆసక్తి) ఏర్పడుతుంది. ఆసక్తివల్ల కామం పుడుతుంది. కామం వల్ల క్రోధం జనిస్తుంది( పుడుతుంది ).

**ఓం క్రోధాద్భవతి సమ్మోహః**
**సమ్మోహాత్స్మృతివిభ్రమః ।**
**స్మృతిభ్రంశాద్బుద్ధినాశో**
**బుద్ధినాశాత్ప్రణశ్యతి ॥63 (110)**

క్రోధం వల్ల మోహం కలుగుతోంది. మోహం వల్ల స్మృతి నశిస్తుంది. స్మృతి నశించడం వల్ల బుద్ధి నశిస్తుంది. బుద్ధి







నశించడం వల్ల మనిషే నశించిపోతాడు.

**ఓం రాగద్వేషవియుక్తైస్తు**
**విషయానింద్రియైశ్చరన్ ।**
**ఆత్మవశ్యైర్విధేయాత్మా**
**ప్రసాదమధిగచ్ఛతి ॥ 64 (111)**

ఓ పార్థా! రాగద్వేషాలు లేకుండా చూసుకోవాలి. ఇంద్రియాలను వశపర్చుకోవాలి. మనస్సును స్వాధీన పర్చుకోవాలి. అలాంటి వారు విషయాల మధ్య ఉన్నా.., మనశ్శాంతిని పొందుతున్నాడు.

**ఓం ప్రసాదే సర్వదుఃఖానాం**
**హానిరస్యోపజాయతే ।**

**ప్రసన్న చేతసో హ్యాశు**

**బుద్ధిః పర్యవతిష్ఠతి ॥ 65 (112)**

మనో నిర్మలత్వం కలిగిన వాడికి సమస్త దు:ఖములు అంతరిస్తున్నాయి. నిర్మలమైన మనస్సు కలిగిన వాడి బుద్ధి శీఘ్రముగా (వెంటనే) ప్రశాంతతను పొందుతుంది కదా!

**ఓం నాస్తి బుద్ధి రయుక్తస్య**

**న చాయుక్తస్య భావనా ।**

**న చాభావయతశ్శాన్తి:**

**అశాన్తస్య కుతస్సుఖమ్ ॥**

**66 (113)**

ఓ అర్జునా! ఇంద్రియ నిగ్రహము, మనస్సు నియంత్రించలేనటువంటి వాడికి ఆత్మనిష్ఠ కుదరదు. ఆత్మచింతన లేని







వాడికి శాంతి లభించదు. శాంతిలేని వాడికి సుఖము ఎలా కలుగుతోంది?

**ఓం ఇంద్రియాణాం హి చరతాం**
**యన్మనోఽనువిధీయతే ।**
**తదస్య హరతి ప్రజ్ఞాం**
**వాయుర్నావమివాంభసి ॥**

**67 (114)**

ఇంద్రియాలు ఇంద్రియ విషయాల వైపు పరుగులెత్తుతుంటే వాటి వెంటపడి తిరిగే మనస్సు మానవుడి యొక్క వివేకాన్ని హరింపజేస్తుంది. ఎలాగంటే నీటిలో పయనించే నావను గాలి పెడదారి పట్టించినట్లే ఉంటుంది!

**ఓం తస్మాద్యస్య మహాబాహో!**





నిగృహీతాని సర్వశః ।
ఇంద్రియాణీంద్రియార్థేభ్యః
తస్య ప్రజ్ఞా ప్రతిష్ఠితా ॥ 68 (115)

అర్జునా! కావున ఇంద్రియాలు ఇంద్రియ విషయాల నుండి అన్ని విధాలా నిగ్రహింపబడాలి. అలాంటి వాని జ్ఞానమే మిగుల స్థిరమై ఉంటుంది.

ఓం యా నిశా సర్వభూతానాం
తస్యాం జాగర్తి సంయమీ ।
యస్యాం జాగ్రతి భూతాని
సా నిశా పశ్యతో మునేః ॥
69 (116)







సమస్త ప్రాణులకు ఏదీ రాత్రి యో దాని యందు జితేంద్రుడైన యోగి మేల్కొని ఉంటాడు. దేనియందు సర్వప్రాణులు మేల్కొని ఉంటాయో.. అది పరమార్థమునుచూస్తున్న మునికి రాత్రి అవుతుంది.

**ఓం ఆపూర్యమాణ మచల ప్రతిష్ఠం**
**సముద్రమాపః ప్రవిశన్తి యద్వత్ ।**
**తద్వత్కామా యం ప్రవిశన్తి సర్వే**
**స శాన్తి మాప్నోతి న కామకామీ ॥**

**70 (117)**

ఓ అర్జునా! ఎంతగా నిండుతున్న హద్దులుమీరకుండా స్థిరంగా ఉండే సముద్రంలో నదీ జలాలు ప్రవేశిస్తూనే ఉంటాయి. అలాగే సమస్తమైన భోగ్యవిషయాలు ఏ వికా







రాన్ని కలిగించకుండా ఎవనిలో ప్రవేశిస్తున్నాయో అతడు శాంతిని పొందుతున్నాడు. కోరికలు కోరే వాడు పొందలేడు.

**ఓం విహాయ కామాన్ యస్సర్వాన్**
**పుమాంశ్చరతి నిస్పృహః ।**
**నిర్మమో నిరహంకారః**
**స శాంతిమధిగచ్ఛతి ॥**

**71 (118)**

ఎవడు సమస్తములైన కోరికలను శబ్దాది విషయాలను త్యజించి, వానియందు ఏ మాత్రము కోరికలేక(ఆశలేక) అహంకారమూ, మమకారమూ లేని వాడైయుండునో అట్టి వాడు శాంతిని పొందుతున్నాడు.





**ఓం ఏషా బ్రాహ్మీస్థితి: పార్థ !**
**నైనాం ప్రాప్య విముహ్యతి ।**
**స్థిత్వాఽ స్యా మంతకాలేఽపి**
**బ్రహ్మనిర్వాణమృచ్ఛతి ॥**

**72 (119)**

ఓ అర్జునా! ఇది అంతయు బ్రాహ్మీరూపస్థితి. దీనిని పొందిన వాడు తిరిగి మోహమును పొందడు. మరణ సమయంలో కూడా ఈ బ్రాహ్మీస్థితిలో నిలిచి బ్రహ్మానందమును పొందుచున్నాడు.

ఇతి శ్రీభగవాన్ గీతాసు ఉపనిషత్సు బ్రహ్మవిద్యాయాం యోగశాస్త్రే శ్రీ కృష్ణార్జున సంవాదే సాంఖ్యయోగోనామ ద్వితీయోధ్యాయ:



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమ:



# శ్రీ భగవాన్ గీత

## మూడవ అధ్యాయము

## కర్మయోగం..!

**ఓం జ్యాయసీ చేత్కర్మణస్తే**
**మతా బుద్ధిర్జనార్దన! ।**
**తత్కిం కర్మణి ఘోరే మాం**
**నియోజయసి కేశవ ! ॥ 1 (120)**

అర్జునుడు చెప్పెను: ఓ కృష్ణా! జ్ఞానము కర్మ కంటే శ్రేష్ఠమైనదని మీ అభిప్రాయ మైతే కృష్ణా.. మరి ఈభయంకరమైన కర్మమునందు నన్ను ఎందుకు దించుచున్నావు?

**ఓం వ్యామిశ్రేణేవ వాక్యేన**
**బుద్ధిం మోహయసీవ మే ।**
**తదేకం వద నిశ్చిత్య**
**యేన శ్రేయో౽హమాప్నుయామ్ ॥**

**2 (121)**

కలగల్పు వలె ( మిశ్రమము వలేవున్న) మీ మాటలతో నా బుద్ధిని కలవరపెట్టుచున్నావు. నాకు ఏది శ్రేయస్సును కలుగజేస్తుందో ఆ ఒక్కదానిని నిశ్చయము చేసి, నాకు చెప్పు.

**ఓం లోకే౽స్మిన్ ద్వివిధా నిష్ఠా**
**పురా ప్రోక్తా మయా౽నఘ! ।**







**జ్ఞానయోగేన సాంఖ్యానాం**
**కర్మయోగేన యోగినామ్ ॥**
**3 (122)**

శ్రీ భగవానుడు పలికెను: పాపరహితుడవైన ఓ అర్జునా! పూర్వము ఈ లోకమున అనుష్ఠాన పద్ధతులు రెండు కలవు. అవి పూర్వము నేనే చెప్పాను. సాంఖ్యులకు జ్ఞానయోగము, యోగులకు కర్మయోగము ,అను రెండు విధములగు అనుష్ఠాన పద్ధతులు నేనే చెప్పాను.

**ఓం న కర్మణా మనారమ్భాత్**
**నైష్కర్మ్యం పురుషో ఽశ్నుతే ।**
**న చ సన్న్యసనాదేవ**
**సిద్ధిం సమధిగచ్ఛతి ॥ 4 (123)**







కర్మలు మానివేసినంత మాత్రాన మానవుడు నైష్కర్మ్య
మును (ఆత్మ స్వరూప స్థితిని) పొందలేరు. కేవలము
కర్మత్యాగ (పనిచేయకుండవున్నంత)మాత్రముచే మోక్ష
స్థితిని ఎవరును పొందలేరు.

**ఓం న హి కశ్చిత్ క్షణమపి**
**జాతు తిష్ఠత్యకర్మకృత్ ।**
**కార్యతే హ్యవశః కర్మ**
**సర్వః ప్రకృతిజైర్గుణైః ॥ 5 (124)**

ఒక్క క్షణకాలమైనను కర్మ ను చేయకుండా ఎవరూ ఉండ
లేరు. ప్రకృతి స్వభావం వలన పుట్టిన గుణములచే ప్రతివా
డు బలత్కారముగా కర్మములను చేయుచూనే ఉన్నారు.





**ఓం కర్మేన్ద్రియాణి సంయమ్య**
**య ఆస్తే మనసా స్మరన్ ।**
**ఇన్ద్రియార్థాన్విమూఢాత్మా**
**మిథ్యాచార స్స ఉచ్యతే ॥**
**6 (125)**

ఎవరు కర్మేంద్రియ, జ్ఞానేంద్రియాలను అణచిపెట్టి కేవలము ఇంద్రియాల యొక్క శబ్దాది విషయములను చింతిస్తూ ఉంటారో మూఢచిత్తుడు అగు అట్టి మనుజుడు కపటమైన ఆచరణ కలవాడని చెప్పబడును.

**ఓం యస్త్విన్ద్రియాణి మనసా**
**నియమ్యారభతేఽర్జున! ।**
**కర్మేన్ద్రియైః కర్మయోగం**







**అసక్తస్స విశిష్యతే ॥ 7 (126)**

ఓ అర్జునా! శ్రేష్ఠుడైన వాడు ఇంద్రియాలను మనస్సు చేత నియంత్రిస్తాడు. ఆసక్తిలేకుండా కర్మేంద్రియాలు చేత కర్మ యోగమును ప్రారంభిస్తాడు (ఆరంభిస్తాడు) .

**ఓం నియతం కురు కర్మ త్వం**
**కర్మ జ్యాయో హ్యకర్మణః ।**
**శరీరయాత్రాఽపి చ తే**
**న ప్రసిద్ధ్యేదకర్మణః ॥ 8 (127)**

నువ్వు మాత్రము నియమిత కర్మలను చేయుము. కర్మ మానుటకంటే కర్మ చేయడమే శ్రేయస్కరం. కర్మ చేయకపోతే దేహయాత్ర కూడా సాగదు (జరగదు).

**ఓం యజ్ఞార్థాత్కర్మణోఽన్యత్ర**

**లోకోఽయం కర్మబంధనః ।**
**తదర్థం కర్మ కౌంతేయ !**
**ముక్తసంగస్సమాచర ॥9 (128)**

ఓ అర్జునా! యజ్ఞం కొరకు కాకుండా ఈ లోకములో చేసే కర్మలన్నీ (పనులన్నీ)బంధాలకు కారణములు (బంధింప బడతారు). కావున సంగత్వములేకుండా యజ్ఞం కొరకైనా కర్మలను ఆచరించు.

**ఓం సహయజ్ఞాః ప్రజాస్సృష్ట్వా**
**పురోవాచ ప్రజాపతిః ।**
**అనేన ప్రసవిష్యధ్వం**
**ఏష వోఽస్త్విష్టకామధుక్ ॥**
**10 (129)**







పూర్వము బ్రహ్మదేవుడు యజ్ఞములతో సహా ప్రజలను సృష్టించాడు. ఈ యజ్ఞములచే మీరు అభివృద్ధిని పొందండి ఆ యజ్ఞములు మీ అభిష్టాలను (కోరికలను) తీరుస్తాయి. అని వారితో పలికాడు.

**ఓం దేవాన్భావయతానేన**
**తే దేవా భావయన్తు వ: ।**
**పరస్పరం భావయంత:**
**శ్రేయ: పరమవాప్స్యథ ॥**

**11 (130)**

యజ్ఞములచే దేవతలను తృప్తి పర్చండి, ఆ దేవతలు మిమ్ములను తృప్తి పరుస్తారు. ఈ ప్రకారముగా పరస్పరము తృప్తిపర్చుకుంటూ.., ఉత్తమ శ్రేయస్సును పొందగలరు.





**ఓం ఇష్టా న్భోగాన్హి వో దేవా**
**దాస్యన్తే యజ్ఞభావితా: ।**
**తైర్దత్తాన ప్రదాయైభ్యో**
**యో భుఙ్క్తే స్తేన ఏవ స: ॥**

**12 (131)**

యజ్ఞం చేత తృప్తిపొందిన( సంతోషించిన ) దేవతలు మీకు ఇష్టమైన భోగాలను ప్రసాదిస్తారు. అలా ప్రసాదించిన వాటిని తిరిగి దేవతలకు సమర్పించకుండా ఎవరైతే అనుభవస్తారో (తింటారో) వారు చోరులు (దొంగలు).

**ఓం యజ్ఞశిష్టాశ్శిన స్సంతో**
**ముచ్యన్తే సర్వకిల్బిషై: ।**







**భుఞ్జతే తే త్వఘం పాపా**
**యే పచన్త్యాత్మకారణాత్ ॥**
**13 (132)**

యజ్ఞము నందు భగవతార్పణ చేసిన పదార్థములు తిను సత్పురుషుల (సంతులు). సమస్త పాపముల నుండి విముక్తిని పొందుతున్నారు. అలాకాకుండా ఎవరైతే కేవలం తన కొరకే వండుకొని తింటున్నారో అట్టి పాపాత్ములు పాపాన్నే తింటున్నారు (ఆరగిస్తున్నారు)

**ఓం అన్నాద్భవంతి భూతాని**
**పర్జన్యాదన్నసంభవ: ।**
**యజ్ఞాద్భవతి పర్జన్యో**
**యజ్ఞ: కర్మసముద్భవ: ॥14 (133)**

అన్నం వలన ప్రాణులు పుడుతున్నాయి. మేఘం వలన అన్నం కలుగుతుంది. యజ్ఞం వలన మేఘం ఏర్పడుతుంది. యజ్ఞము సత్కర్మల వలనే కలుగుతుంది.

**ఓం కర్మ బ్రహ్మోద్భవం విద్ధి**
**బ్రహ్మాక్షరసముద్భవమ్ ।**
**తస్మాత్సర్వగతం బ్రహ్మ**
**నిత్యం యజ్ఞే ప్రతిష్ఠితమ్ ॥**
**15 (134)**

కర్మ వేదము వలన కలుగుతుంది. వేదము అక్షర స్వరూపుడైన బ్రహ్మము నుండి కలుగుతుంది. కావున సర్వవ్యాపకమగు బ్రహ్మము సదా( నిరంతరం ) యజ్ఞము నందు స్థిరపడి ఉన్నాడని తెలుసు కొనుము.

**ఓం ఏవం ప్రవర్తితం చక్రం**
**నానువర్తయతీహ యః ।**
**అఘాయురిన్ద్రియారామో**
**మోఘం పార్థ స జీవతి ॥**
**16 (135)**

ఓ అర్జునా! ఈ విధంగా తిరుగుతున్న కర్మ చక్రాన్ని అనుసరించి, ప్రవర్తించని వాడు పాప జీవితాన్ని గడుపుతున్నాడు. ఇంద్రియ లోలుడై వ్యర్థంగా జీవిస్తూ..., బ్రతుకుతున్నాడు.

**ఓం యస్త్వాత్మరతిరేవ స్యాత్**
**ఆత్మతృప్తశ్చ మానవః ।**
**ఆత్మన్యేవ చ సంతుష్టః**







**తస్య కార్యం న విద్యతే ॥ 17 (136)**

కేవలము ఆత్మయందే రమించువాడు, ఆత్మయందే తృప్తి పొందువాడు, ఆత్మయందే సంతోషించువాడు చేయవల్సినపని (కార్యము) ఏమీ లేదు.

**ఓం నైవ తస్య కృతేనార్థో**
**నాకృతేనేహ కశ్చన ।**
**న చాస్య సర్వభూతేషు**
**కశ్చి దర్థవ్యపాశ్రయః ॥ 18 (137)**

అటువంటి ఆత్మజ్ఞానికి ఈ లోకము నందు కర్మలు చేయుట వలన ఏమీ ప్రయోజనం లేదు. కర్మ చేయక పోయినా..., ఏమీ ప్రయోజనం ఉండదు. అతనికి సర్వప్రాణుల యందు

ఎట్టి ప్రయోజనం కొరకైనను ఆశ్రయింప తగినది ఏమియూ లేదు.

**ఓం తస్మాదసక్తస్సతతం**
**కార్యం కర్మ సమాచర ।**
**అసక్తో హ్యాచరన్ కర్మ**
**పరమాప్నోతి పూరుషః ॥**

**19 (138)**

కాబట్టి, నీవు ఫలాపేక్ష లేకుండా చేయతగిన కర్మను చక్కగా చెయ్యి. ఫలాపేక్షలేకుండా కర్మను ఆచరించేవాడు మోక్షమును పొందును.

**ఓం కర్మణైవ హి సంసిద్ధిం**
**ఆస్థితా జనకాదయః ।**

**లోకసంగ్రహమేవాపి**

**సంపశ్యన్కర్తు మర్హసి ॥ 20 (139)**

జనకుడు మొదలైన వారు నిష్కామ కర్మ చేతనే మోక్షము ను పొందిరి. నీవు కూడా లోకహితమును దృష్టిలో ఉంచు కొని నిష్కామ కర్మను ఆచరించడమే ఉత్తమమైనది.

**ఓం యద్యదాచరతి శ్రేష్ఠః**

**తత్తదేవేతరో జనః ।**

**స యత్ప్రమాణం కురుతే**

**లోక స్తదనువర్తతే ॥ 21 (140)**

శ్రేష్ఠుడు( గొప్పవాడు ) దేనిని ఆచరిస్తే.., దానినే ఇతరు లు ఆచరిస్తారు. దేనిని ప్రమాణముగా శ్రేష్ఠుడు తీసుకొం

టాడో..., దానినే తక్కినవారు ప్రమాణంగా తీసుకుంటారు (స్వీకరిస్తారు).

**ఓం నమే పార్థాస్తి కర్తవ్యం**
**త్రిషు లోకేషు కించన ।**
**నానవాప్త మవాప్తవ్యం**
**వర్త ఏవ చ కర్మణి ॥ 22 (141)**

ఓ అర్జునా! మూడు లోకాలలో నేను చేయువల్సిన కార్య మంటూ నాకు ఏదీయునూ లేదు. నేను పొందనిది లేదు. పొందవల్సినది లేదు. అయినా నేను కర్మలను చేయు చూనే ఉన్నాను.

**ఓం యది హ్యహం న వర్తేయం**
**జాతు కర్మణ్యతన్ద్రితః ।**





**మమ వర్త్మానువర్తన్తే**

**మనుష్యాః పార్థ! సర్వశః ॥**

**23 (142)**

ఓ అర్జునా! నేను ఎల్లప్పుడు జాగరూకుడనై (అప్రమత్తున్నై) కర్మలను ఆచరిస్తూ ఉంటాను. జాగరూకుడనై చేయకపోతే జనులందరూ ఆ మార్గమునే అనుసరిస్తారు. అలాగే ప్రవర్తిస్తారు.

**ఓం ఉత్సీదేయురిమే లోకా**

**న కుర్యాం కర్మ చేదహమ్ ।**

**సంకరస్య చ కర్తా స్యాం**

**ఉపహన్యామిమాః ప్రజాః ॥**

**24 (143)**

నేను కర్మ చేయడం మానేస్తే..., ప్రజలు కూడా కర్మలు చేయకుండా చెడిపోతారు. కర్మ సంకరమునకు నేను కర్తను అవుతాను. ప్రజలను పాడు చేసినవాణ్ణి కూడా అవుతాను (చెడగొట్టిన వాడిని అవుతాను)

**ఓం సక్తాః కర్మణ్యవిద్వాంసో**
**యథా కుర్వన్తి భారత! ।**
**కుర్యాద్విద్వాం స్తథాఽసక్తః**
**చికీర్షుర్లోకసంగ్రహమ్ ॥**

**25 (144)**

ఓ అర్జునా! జ్ఞానం లేని వారు ( అజ్ఞానులు ) ఫలాపేక్షతో కర్మలను ఆచరిస్తూ ఉంటారు. జ్ఞాని కూడా అలాగే కర్మలు చేస్తూ ఉంటారు. కాకపోతే ఫలాపేక్ష లేకుండా చేస్తూంటాడు.







లోక కళ్యాణం నిమిత్తం కార్యములు చేస్తూ ఉంటాడు.

**ఓం న బుద్ధిభేదం జనయేత్**
**అజ్ఞానాం కర్మసజ్గినామ్ ।**
**జోషయేత్సర్వకర్మాణి**
**విద్వాన్యుక్తస్సమాచరన్ ॥**
**26 (145)**

జ్ఞానియగు వాడు అజ్ఞానుల యొక్క బుద్ధిని కలత పెట్టకూడదు. తాను యోగయుక్తుడై సమస్త కర్మలను నేర్పుతో ఆచరిస్తూ ఉండాలి. ఇతరులు కూడా తన ఆచరణను చూసి, ఆ ప్రకారము ఆచరించేటట్లు చేయవలెను.

**ఓం ప్రకృతేః క్రియమాణాని**
**గుణైః కర్మాణి సర్వశః ।**







**అహంకారవిమూఢాత్మా**

**కర్తా ఽ హమితి మన్యతే ॥**

**27 (146)**

చేసే పనులన్నీ(కర్మలు) ప్రకృతి యొక్క గుణములచేతనే (సత్వ, రజ, తమో) చేయబడుతూ ఉంటాయి. ఆత్మజ్ఞానం లేని అహంకారి నేను కర్తను అని భావిస్తూ(తలుస్తూ) ఉంటాడు.

**ఓం తత్త్వవిత్తు మహాబాహో!**

**గుణకర్మవిభాగయోః ।**

**గుణా గుణేషు వర్తన్త**

**ఇతి మత్వా న సజ్జతే ॥**

**28 (147)**







గొప్ప బాహువులుగల ఓ అర్జునా! గుణముల యొక్క, విభజన గురించి వాస్తవమును తెలిసివాడు జ్ఞాని. ఇంద్రియాలు అనే గుణాలు, విషయాలు అనే గుణాలయందు ప్రవర్తిస్తూ ఉన్నాయని భావిస్తారు( తలుస్తారు ) వాటియందు ఆసక్తి లేకుండా ఉంటారు.

**ఓం ప్రకృతేర్గుణసమ్మూఢా:**
**సజ్జన్తే గుణకర్మసు ।**
**తానకృత్స్నవిదో మన్దాన్**
**కృత్స్నవిన్నవిచాలయేత్ ॥**

**29 (148)**

ప్రకృతి యొక్క రాజసాది గుణములచే మోహపెట్టబడిన వారై దేహేంద్రియాదులు యొక్క క్రియలు ( కర్మలు )

నందు ఆసక్తులై ప్రవర్తించు కర్మసంగులగు అల్పజ్ఞులనూ, మందమతులనూ ఆత్మజ్ఞాని చలింపచేయకూడదు.

**ఓం మయి సర్వాణి కర్మాణి**
**సన్న్యస్యాధ్యాత్మ చేతసా ।**
**నిరాశీర్నిర్మమో భూత్వా**
**యుధ్యస్వ విగతజ్వర: ॥**

**30 (149)**

ఓ అర్జునా! సమస్త కర్మలను వివేక బుద్ధితో నాయందు సమర్పించు, ఆశను విడిచిపెట్టు, మమతను వదిలిపెట్టు, దు:ఖానికి దూరమై యుద్ధం చేయుము

**ఓం యే మే మతమిదం నిత్యం**
**అనుతిష్ఠన్తి మానవా: ।**







**శ్రద్ధావన్తోఽనసూయన్తో**

**ముచ్యన్తే తేఽపి కర్మభి: ॥**

**31 (150)**

ఏ మనుజులు శ్రద్ధావంతులై ఆసూయలేని వారై, ఈ నా అభిప్రాయమును ఎల్లప్పుడూ ఆచరణ చేస్తూ ఉంటారో వారు కర్మబంధం నుండి విడి పడుతున్నారు.

**ఓం యే త్వేతదభ్యసూయన్తో**

**నానుతిష్ఠన్తి మే మతమ్ ।**

**సర్వజ్ఞానవిమూఢాంస్తాన్**

**విద్ధి నష్టా నచేతస: ॥ 32 (151)**

ఎవరు నా అభిప్రాయమును ద్వేషించువారై అనుసరింప

రో అట్టి వారిని మూర్ఖులు అంటారు. వారిని సర్వజ్ఞాన శూన్యులు గా, భ్రష్టులుగా, చెడిపోయిన వారిగా తెలుసుకో.

**ఓం సదృశం చేష్టతే స్వస్యాః**
**ప్రకృతేర్జ్ఞానవానపి ।**
**ప్రకృతిం యాన్తి భూతాని**
**నిగ్రహః కిం కరిష్యతి ॥**

**33 (152)**

జ్ఞానవంతుడైనను ప్రకృతికి (ప్రపంచమునకు) అనుగుణముగానే ప్రవర్తిస్తున్నారు.ప్రాణులన్నీ ప్రకృతిని అనుసరించే నడుస్తున్నాయి. కావున ఇక నిగ్రహము ఏమీ చేయగలదు?

**ఓం ఇన్ద్రియస్యేన్ద్రియస్యార్థే**
**రాగద్వేషౌ వ్యవస్థితౌ ।**

**తయోర్న వశమాగచ్ఛేత్**
**తౌ హ్యస్య పరిపన్థినౌ ॥**

**34 (153)**

ప్రతి ఇంద్రియమునకు వానివాని విషయమునందు రాగ ద్వేషాలు ఏర్పడుచున్నవి. ఆ రాగ ద్వేషాలకు ఎవరునూ వశపడకూ డదు( లోబడకూడదు ). రాగ ద్వేషాలు సాధ కునికి ప్రబల శత్రువులు కదా!

**ఓం శ్రేయాన్స్వధర్మో విగుణః**
**పరధర్మాత్స్వనుష్ఠితాత్ ।**
**స్వధర్మే నిధనం శ్రేయః**
**పరధర్మో భయావహః ॥**

**35 (154)**

చక్కగా ఆచరింపబడిన ఇతరుల ధర్మముకంటే గుణము లేనిదైనను తన స్వధర్మమే శ్రేష్ఠమైనది. స్వధర్మము నందు మరణమైనను మంచిదే. ఇతరుల ధర్మము(పరధర్మము) భయంకరమైంది.

**ఓం అథ కేన ప్రయుక్తోఽయం**
**పాపం చరతి పూరుషః ।**
**అనిచ్ఛన్నపి వార్ష్ణేయ!**
**బలాదివ నియోజితః ॥**

**36 (155)**

అర్జునుడు పలికెను! ఓ కృష్ణా! తనకు ఇష్టము లేకున్నా.., ఎవరో బలవంతంగా ఆజ్ఞాపించినట్లు మనిషి పాపాలను చేస్తున్నాడు. మనిషిని ప్రేరేపించేది ఏది?







**ఓం కామ ఏష క్రోధ ఏష**
**రజోగుణసముద్భవ: ।**
**మహాశనో మహాపాప్మా**
**విద్ధ్యేనమిహ వైరిణమ్ ॥**

**37 (156)**

శ్రీ భగవాన్ చెప్పెను: రజోగుణం వలన పుట్టిన కామమే పాపానికి కారణం. క్రోధమే పాప కార్యం. దీనికి తృప్తి లేదు. మహా పాపాలకు కూడా ఇదే కారణం. ఈ కామాన్ని, క్రోధాన్ని ఇక్కడ శత్రువు అని తెలుసుకో.

**ఓం ధూమేనావ్రియతే వహ్ని:**
**యథాఽఽదర్శో మలేన చ ।**







## యథోల్బేనావృతో గర్భః
## తథా తేనేద మావృతమ్ ॥

**38 (157)**

పొగచేత అగ్నియూ, మురికి చేత అద్దమూ, మావి చేత గర్భముయందలి శిశువు, ఏవిధంగా కప్పబడి ఉండునో, అలాగే ఈ కామము చేత ఆత్మజ్ఞానము కప్పబడి ఉంది.

## ఓం ఆవృతం జ్ఞానమేతేన
## జ్ఞానినో నిత్యవైరిణా ।
## కామరూపేణ కౌన్తేయ!
## దుష్పూరేణానలేన చ ॥

**39 (158)**





ఓ అర్జునా! కామము ఎన్నటికీ నిండదు. అగ్ని వలె తృప్తి చెందనిది. ఆశా రూపమైంది. జ్ఞానికి నిరంతర శత్రువు అగు ఈ కామం చేత జ్ఞానం కప్పబడి ఉంది.

**ఓం ఇంద్రియాణి మనో బుద్ధి:**
**అస్యాధిష్ఠానముచ్యతే ।**
**ఏతైర్విమోహయత్యేష**
**జ్ఞానమావృత్య దేహినమ్ ॥**

**40 (159)**

ఓ అర్జునా! ఈ కామానికి ఇంద్రియాలు, మనస్సు,బుద్ధి ఆశ్రయములు( నివాస స్థానాలు ) ఈ ఇంద్రియాల చేత కామము జ్ఞానాన్ని కప్పి జీవుడికి మోహాన్ని కలుగజేయు చున్నది.







**ఓం తస్మాత్త్వ మింద్రియాణ్యాదౌ**
**నియమ్య భరతర్షభ! ।**
**పాప్మానం ప్రజహి హ్యేనం**
**జ్ఞానవిజ్ఞాననాశనమ్ ॥**

**41 (160)**

భరతవంశ శ్రేష్ఠుడువగు ఓ అర్జునా! అందువలన మొదట నువ్వు ఇంద్రియాలను వశపరుచుకో. ఆ తరువాత కామాన్ని పూర్తిగా తుడిచిపెట్టు. కామము జ్ఞానాన్ని, విజ్ఞానాన్ని నాశనం చేస్తుంది(హరించి వేస్తుంది) అది మహాపాపి.
ఈ కామమును తప్పకుండా సంపూర్ణంగా విడిచివేయుము.

**ఓం ఇంద్రియాణి పరాణ్యాహు:**
**ఇంద్రియేభ్య: పరం మన: ।**





**మనసస్తు పరా బుద్ధి:**
**యో బుద్ధే: పరతస్తు స: ॥**

**42 (161)**

దేహముకంటే ఇంద్రియాలు గొప్పవి. ఇంద్రియాలు కంటే మనస్సు గొప్పది. మనస్సుకంటే బుద్ధి గొప్పది. బుద్ధికంటే గొప్పవాడు ఎవరో అతడే ఆత్మ! అని పెద్దలు చెబుతుంటారు.

**ఓం ఏవం బుద్ధే: పరం బుద్ధ్వా**
**సంస్తభ్యాత్మానమాత్మనా ।**
**జహి శత్రుం మహాబాహో!**
**కామరూపం దురాసదమ్ ॥**

**43 (162)**

గొప్ప బాహువులుగల ఓ అర్జునా! ఈ విధముగా బుద్ధి కంటే అతీతమైనదానినిగా( శ్రేష్ఠమైనదానినిగా) ఆత్మను తెలుసు కొని (యెరిగి) బుద్ధిచేత మనస్సును బాగుగా అరికట్టి జయించుటకు కష్టసాధ్యమైనట్టి ఈ కామము అను శత్రువును నశింపజేయుము(జయించు )

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సుబ్రహ్మ విద్యా యాం, యోగశాస్త్రే శ్రీకృష్ణార్జునుల సంవాదే కర్మయోగో నామ తృతీయోధ్యాయ:





ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః

# శ్రీ భగవాన్ గీత

## నాలుగవ అధ్యాయము

## జ్ఞానయోగము..!

ఓం ఇమం వివస్వతే యోగం
ప్రోక్తవానహ మవ్యయమ్ ।
వివస్వా న్మనవే ప్రాహ
మను రిక్ష్వాకవే ఽ బ్రవీత్ ॥
1 (163)

శ్రీభగవానుడు చెప్పెను! ఈ నిష్కామ కర్మయోగము నశించేది కాదు. దీనిని మొదట నేను సూర్యునికి చెప్పాను. సూర్యుడు వైవస్వత మనువునకు చెప్పాడు. మనువు







ఇక్ష్వాకునకు చెప్పాడు.

**ఓం ఏవం పరంపరాప్రాప్తం**
**ఇమం రాజర్షయో విదు: ।**
**స కాలేనేహ మహతా**
**యోగో నష్ట: పరన్తప! ॥ 2 (164)**

పరంతపా! ఈ ప్రకారముగా ఈ యోగము పరంపరంగా ప్రాప్తించింది. ఈ నిష్కామ కర్మయోగమును రాజర్షులు తెలిసికొనిరి చాలా కాలము గడిచినందున ఆ యోగము ఇప్పుడు ఈ లోకమున అదృశ్యమైనది( గుప్తమైనది )

**ఓం స ఏవాయం మయా తేఽద్య**
**యోగ: ప్రోక్త: పురాతన: ।**







**భక్తోఽసి మే సఖా చేతి**

**రహస్యం హ్యేత దుత్తమమ్ ॥**

**3 (165)**

నీవు నా భక్తుడవు, మిత్రుడవు కావున పురాతనమైన ఈ యోగాన్ని నీకు చెప్పుచున్నాను. ఈ యోగము శ్రేష్ఠమైనది, రహస్యమైనదని తెలుసుకొనుము.

**ఓం అపరం భవతో జన్మ**

**పరం జన్మ వివస్వత: ।**

**కథ మేత ద్విజానీయాం**

**త్వమాదౌ ప్రోక్తవానితి ॥ 4 (166)**

అర్జునుడు చెప్పెను! ఓ కృష్ణా ! మీ జన్మ ఇటీవలది (ఇప్పటిది). సూర్యుని జన్మ పురాతనమైనది. అట్టిచో

మీరు సూర్యునికి ఉపదేశించారని నేను ఎట్లు గ్రహించెదను?

**ఓం బహూని మే వ్యతీతాని**
**జన్మాని తన చార్జున! ।**
**తాన్యహం వేద సర్వాణి**
**న త్వం వేత్థ పరన్తప! ॥ 5 (167)**

శ్రీ భగవానుడు చెప్పెను! ఓ అర్జునా! నీకూ, నాకు ఎన్నో జన్మలు గడిచిపోయాయి. అవన్నీ నాకు తెలుసు. నీకు మాత్రం అవేవి తెలియదు( నీవెఱుగవు)

**ఓం అజోఽపి సన్నవ్యయాత్మా**
**భూతానా మీశ్వరోఽపి సన్ ।**







**ప్రకృతిం స్వామధిష్ఠాయ**
**సంభవామ్యాత్మమాయయా ॥**

**6 (168)**

నేను పుట్టుకలేనివాడను, వినాశము తెలియని వాడను. సర్వప్రాణులకు ఈశ్వరుడను. అయినా ప్రకృతిని నాఆధీనంలో ఉంచుకొని నా మాయాశక్తి చేత (ద్వారా) అవతరిస్తూ (జన్మిస్తూ)ఉంటాను.

**ఓం యదా యదా హి ధర్మస్య**
**గ్లానిర్భవతి భారత! ।**
**అభ్యుత్థాన మధర్మస్య**
**తదాత్మానాం సృజామ్యహమ్ ॥**

**7 (169)**







అర్జునా! ఎప్పుడెప్పుడు(ఎప్పుడైతే) ధర్మానికి హానికలిగినప్పుడు, అధర్మం వృద్ధి చెందినప్పుడు నన్ను నేనే సృష్టించుకుంటూ ఉంటాను.

**ఓం పరిత్రాణాయ సాధూనాం**
**వినాశాయ చ దుష్కృతామ్ ।**
**ధర్మసంస్థాపనార్థాయ**
**సంభవామి యుగే యుగే ॥**

**8 (170)**

సాధువులను రక్షించడానికి, దుష్టులను శిక్షించడానికి, ధర్మాన్ని స్థాపించడానికి ప్రతి యుగములో నేను అవతరిస్తూ ఉంటాను( పుడుతూ ఉంటాను)

**ఓం జన్మ కర్మ చ మే దివ్యం**





**ఏవం యో వేత్తి తత్త్వత: ।**
**త్యక్త్వా దేహం పునర్జన్మ**
**నైతి మామేతి సో౽ర్జున! ॥**

**9 (171)**

ఓ అర్జునా! నా జన్మమము దివ్యమైనది. నా కర్మలు దివ్యములు. నా యథార్థ స్వరూపమును తెలుసుకున్న వారు శరీరమును విడిచిపెట్టిన తరువాత తిరిగి పుట్టరు. నన్నే చేరిపోతారు( నన్నే పొందుతారు ).

**ఓం వీతరాగభయక్రోధా**
**మన్మయా మాముపాశ్రితా: ।**
**బహవో జ్ఞానతపసా**







**పూతా మద్భావమాగతాః ॥**

**10 (172)**

అనురాగము, భయము,క్రోధము విడిచిన వారు నాయందే చిత్తము లగ్నం చేసిన వారు, నన్నే ఆశ్రయించిన వారు అనేకులు. ఇట్టి జ్ఞాన తపస్సుచే పవిత్రులై నా స్వరూపమును పొందియుండెను.

**ఓం యే యథా మాం ప్రపద్యన్తే**
**తాం స్తథైవ భజామ్యహమ్ ।**
**మమ వర్త్మానువర్తన్తే**
**మనుష్యాః పార్థ సర్వశః ॥**

**11 (173)**







ఓ పార్థ! నన్ను ఎవరు యే ప్రకారముగా సేవిస్తే నేను వారిని ఆ ప్రకారముగానే అనుగ్రహిస్తాను. మానవులు అన్ని విధాలుగా నా మార్గాన్నే అనుసరించు చున్నారు.

**ఓం కాంక్షన్త: కర్మణాం సిద్ధిం**
**యజన్త ఇహ దేవతా: ।**
**క్షిప్రం హి మానుషే లోకే**
**సిద్ధిర్భవతి కర్మజా ॥ 12 (174)**

కర్మల యొక్క ఫల ప్రాప్తిని ఆశించే మానవులు ఈ లోకమున దేవతలను ఆరాధించుచున్నారు. ఎందుకనగా కర్మ ఫలము మనుష్య లోకములో శీఘ్రంగా (వెంటనే) కలుగుచున్నది.

**ఓం చాతుర్వర్ణ్యం మయా సృష్టం**
**గుణకర్మవిభాగశః ।**
**తస్య కర్తారమపి మాం**
**విద్ధ్యకర్తారమవ్యయమ్ ॥ 13 (175)**

నాలుగు వర్ణాలను గుణములను బట్టి వారిని నేనే సృష్టించాను. దానికి నేను కర్తనే అయినా.., అకర్తగా తెలుసుకో. నన్ను నాశనం లేని వానిగా గ్రహించు.

**ఓం న మాం కర్మాణి లిమ్పన్తి**
**న మే కర్మఫలే స్పృహా ।**
**ఇతి మాం యోఽభిజానాతి**







**కర్మభిర్న స బధ్యతే ॥ 14 (176)**

నన్ను కర్మలు అంటవు. నాకు కర్మ ఫలములపై ఆశలేదు. ఇలా నన్ను తెలుసుకున్న వారిని కర్మలు బంధించలేవు.

**ఓం ఏవం జ్ఞాత్వా కృతం కర్మ**
**పూర్వైరపి ముముక్షుభి: ।**
**కరు కర్మైవ తస్మాత్త్వం**
**పూర్వై: పూర్వతరం కృతమ్ ॥**
**15 (177)**

ఈ ప్రకారముగా తెలుసుకొని పూర్వము ఎందరో ముముక్షువులు నిష్కామముగా కర్మలను ఆచరించారు. కావున నీవు కూడా వారిలాగే పురాతనమైన నిష్కామ కర్మను ఆచరించు.

**ఓం కిం కర్మ కిమకర్మేతి**
**కవయో ఽ ప్యత్ర మోహితా: ।**
**తత్తే కర్మ ప్రవక్ష్యామి**
**యద్జ్ఞాత్వా మోక్ష్యసే ఽ శుభాత్ ॥**
**16 (178)**

'ఏది కర్మ?..., 'ఏది ఆకర్మ? అన్న విషయాల్లో జ్ఞానులు కూడా మోహితులు అయ్యారు. 'ఏది తెలుసుకుంటే అశుభము నుండి విడిపడతారో ఆ కర్మ తత్వాన్ని నీకు చక్కగా తెలుపుతాను.

**ఓం కర్మణో హ్యపి బోద్ధవ్యం**
**బోద్ధవ్యం చ వికర్మణ: ।**







**అకర్మణశ్చ బోద్ధవ్యం**

**గహనా కర్మణో గతి: ॥**

**17 (179)**

చేయవలసిన కర్మను గూర్చి తెలుసుకోవాలి. చేయకూడని కర్మను గూర్చి తెలుసుకోవాలి. కర్మ రహిత స్థితిని గూర్చి తెలుసుకోవాలి. కర్మల యొక్క తత్వము చాలా అగాధం కదా!

**ఓం కర్మణ్యకర్మ య: పశ్యేత్**

**అకర్మణి చ కర్మయ: ।**

**స బుద్ధిమాన్మనుష్యేషు**

**స యుక్త: కృత్స్నకర్మకృత్ ॥**

**18 (180)**





కర్మలలో అకర్మను, అకర్మము నందు కర్మను చూచువాడు బుద్ధి మంతుడు. అతడే యోగి. అతడు సర్వ కర్మలన్నీ ఆచరించిన వాడే అగుచున్నాడు.

**ఓం యస్య సర్వే సమారంభా:**
**కామసంకల్పవర్జితా: ।**
**జ్ఞానాగ్ని దగ్ధకర్మాణం**
**తమాహు: పణ్డితం బుధా: ॥**

**19 (181)**

ఎవని యొక్క సమస్త కర్మలు సంకల్పం( కోరిక ) అనునవి లేకయుండునో జ్ఞానము అనే అగ్ని చేత దహింపబడిన కర్మల గల అట్టి వాడిని పండితుడు అని విజ్ఞులు చెప్పుచున్నారు (పెద్దల మాట).





ఓం త్యక్త్వా కర్మఫలాసఙ్గం
నిత్యతృప్తో నిరాశ్రయః ।
కర్మణ్యభిప్రవృత్తోఽపి
నైవ కించిత్కరోతి సః ॥
20 (182)

ఎవరు కర్మ ఫలము నందు ఆసక్తిలేని వాడు, నిత్య తృప్తుడు, నిరాశ్రయులైన ఋషులు కర్మలను చేస్తూ ఉన్నా.., వాస్తవానికి ఒక్కింతయైనను(కొంచెం కూడా) చేయని వారే అగును.

ఓం నిరాశీర్యతచిత్తాత్మా
త్యక్తసర్వపరిగ్రహః ।

**శారీరం కేవలం కర్మ**
**కుర్వన్నాప్నోతి కిల్బిషమ్ ॥**

**21 (183)**

ఆశలేని వాడు, ఇంద్రియములను, దేహమును నిగ్రహించు వాడు ఏ వస్తువును పరిగ్రహించనివాడు అయిన ఏ మనుజుడు శరీరం మాత్రము చేత కర్మలను చేసినా..పాపమును పొందడు.

**ఓం యదృచ్ఛాలాభసన్తుష్టో**
**ద్వంద్వాతీతో విమత్సరః ।**
**సమస్సిద్ధావసిద్ధౌ చ**
**కృత్వాపి న నిబధ్యతే ॥**

**22 (184)**







కోరుకోకుండా లభించిన దానితో సంతుష్టిని( సంతృప్తి) చెందిన వాడు, ద్వందాలు ( సుఖదు:ఖాలు ) దాటిన వాడు, మాత్సర్యంలేని వాడు, ఫలము యొక్క ప్రాప్తప్రాప్తము లందు సమబుద్ధి కలవాడు కార్యము సిద్ధించిననూ, సిద్ధింప కున్ననూ సమభావంతో ఉండు మనుజుడు కర్మ చేసినను బంధింపబడడు.

**ఓం గతసఙ్గస్య ముక్తస్య**
**జ్ఞానావస్థితచేతస: ।**
**యజ్ఞాయాచరత: కర్మ**
**సమగ్రం ప్రవిలీయతే ॥**

**23 (185)**

దేనియందునూ ఆసక్తిలేని వాడు, బంధము నుండి విడిపడి

న వాడు , మనస్సును జ్ఞానం నందు నిలిపిన వాడు కేవలము యజ్ఞార్థమై కర్మను ఆచరించువాడైన మానవుని సర్వ కర్మము లు సంపూర్ణముగా విలీనమౌతున్నాయి.

**ఓం బ్రహ్మార్పణం బ్రహ్మహవి:**
**బ్రహ్మాగ్నౌ బ్రహ్మణాహుతమ్ ।**
**బ్రహ్మైవ తేన గన్తవ్యం**
**బ్రహ్మకర్మ సమాధినా ॥24 (186)**

అర్పణము బ్రహ్మము, హవిస్సు బ్రహ్మము, అగ్ని బ్రహ్మము, బ్రహ్మ స్వరూపుడైన యజమాని చేసే హోమము బ్రహ్మమే. సర్వమూ బ్రహ్మమే అనే భావనతో హోమము చేసేవాడు పొందే ఫలము కూడా బ్రహ్మమే అగును.







**ఓం దైవమేవాపరే యజ్ఞం**
**యోగిన: పర్యుపాసతే ।**
**బ్రహ్మాగ్నావపరే యజ్ఞం**
**యజ్ఞేనైవోపజుహ్వాతి ॥ 25 (187)**

కొందరు యోగులు దేవతలను ఉపాసించే యజ్ఞమును చేస్తున్నారు. మరికొందరు జీవబ్రహ్మైక్య భావనచే (ఆత్మైక్య) బ్రహ్మము అనే అగ్ని యందు హోమము చేయుచున్నారు.

**ఓం శ్రోత్రాదీనీన్ద్రియాణ్యన్యే**
**సంయమాగ్నిషు జుహ్వాతి ।**
**శబ్దాదీన్విషయానన్యే**

**ఇన్ద్రియాగ్నిషు జుహ్వతి ॥**

**26 (188)**

కొందరు చెవి మొదలైన ఇంద్రియములను నిగ్రహమనే అగ్ని యందు హోమము చేయుచున్నారు. మరికొందరు శబ్దాది విషయాలను ఇంద్రియములనే అగ్ని యందు హోమము చేయుచున్నారు.

**ఓం సర్వాణీన్ద్రియకర్మాణి**
**ప్రాణకర్మాణి చాపరే ।**
**ఆత్మసంయమయోగాగ్నౌ**
**జుహ్వతి జ్ఞానదీపితే ॥**

**27 (189)**

మరి కొందరు సమస్తములైన ఇంద్రియ వ్యాపారాలను, ప్రాణ చేష్టలన్నింటిని, జ్ఞాన దీపమైన మనోనిగ్రహమనే యోగాగ్ని యందు హోమము చేయుచున్నారు.

**ఓం ద్రవ్యయజ్ఞా స్తపోయజ్ఞా**
**యోగయజ్ఞాస్తథా ఉపరే ।**
**స్వాధ్యాయ జ్ఞానయజ్ఞాశ్చ**
**యతయ స్సంశిత వ్రతాః ॥**

**28 (190)**

ద్రవ్య యజ్ఞాన్ని, కొందరు తపోయజ్ఞాన్ని, కొందరు యోగ యజ్ఞాన్ని, కొందరు స్వాధ్యాయ యజ్ఞాన్ని, కొందరు జ్ఞాన యజ్ఞాన్ని ఆచరిస్తూ ఉన్నారు. వీరందరూ ధృడ నిశ్చయ దీక్ష కలిగిన వారు. ప్రయత్న శీలురై ఉన్నారు

**ఓం అపానే జుహ్వతి ప్రాణం**
**ప్రాణే ఽపానం తథాఽపరే ।**
**ప్రాణాపానగతీ రుద్ధ్వా**
**ప్రాణాయామపరాయణాః ॥**

**29 (191)**

కొందరు ప్రాణాయామ యజ్ఞ పరాయణులు మరియు వారు ప్రాణాపాన గతులను నిరోధించి( పూరక, కుంభక, రేచక ) అపానంలో ప్రాణాన్ని, ప్రాణంలో అపానాన్ని హోమం చేస్తూ ఉంటారు.

**ఓం అపరే నియతాహారాః**
**ప్రాణాన్ప్రాణేషు జుహ్వతి! ।**

**సర్వే ఽప్యేతే యజ్ఞవిదో**
**యజ్ఞక్షపితకల్మషాః ॥ 30 (192)**

ఇంకా కొందరు ఆహార విషయాలను పాటిస్తూ, ప్రాణాలను ప్రాణాలయందే హోమము చేయుచున్నారు. వీరందరూ యజ్ఞ విధులు (యజ్ఞం చేసిన వారు ) యజ్ఞము చేత పాపాలను పోగొట్టుకున్నవారు.

**ఓం యజ్ఞశిష్టామృతభుజో**
**యాన్తి బ్రహ్మ సనాతనమ్! ।**
**నాయం లోకో ఽస్త్యయజ్ఞస్య**
**కుతో ఽన్యః కురుసత్తమ! ॥**
**31 (193)**

కురువంశ శ్రేష్ఠ !ఓ అర్జునా!  యజ్ఞం ఆచరింపగా..,
శేషించిన (మిగిలిన) అమృత రూపమైన అన్నమును
భుజించువాడు శాశ్వత పరబ్రహ్మమును పొందుతారు.
అట్టి యజ్ఞం ఒక్కటైనను చేయని వాడికి ఇహలోక సుఖము
లేదు. అట్టిచో ఇక పరలోక సుఖము ఎక్కడిది?

**ఓం ఏవం బహువిధా యజ్ఞా**
**వితతా బ్రహ్మణో ముఖే ।**
**కర్మజాన్విద్ధి తాన్ సర్వాన్**
**ఏవం జ్ఞాత్వా విమోక్ష్యసే ॥**

**32 (194)**

ఈ ప్రకారముగా అనేక విధాలైన యజ్ఞాలు వేదము ఆరం
భం లోనే సవిస్తరంగా చెప్పబడ్డాయి. అవన్నీ కర్మవలన







పుట్టాయని తెలుసుకో

**ఓం శ్రేయాన్ద్రవ్యమయాద్యజ్ఞాత్**
**జ్ఞానయజ్ఞః పరన్తప! ।**
**సర్వం కర్మాఖిలం పార్థ!**
**జ్ఞానే పరిసమాప్యతే ॥ 33 (195)**

ఓ పరంతపా! ద్రవ్యమయ యజ్ఞాలకంటే జ్ఞాన యజ్ఞం శ్రేష్ఠము. పార్థా! సమస్తమైన కర్మలన్నీ జ్ఞానములోనే పరి సమాప్తమౌతాయి.

**ఓం తద్విద్ధి ప్రణిపాతేన**
**పరిప్రశ్నేన సేవయా ।**
**ఉపదేక్ష్యన్తి తే జ్ఞానం**







**జ్ఞానినస్తత్త్వదర్శిన: ॥ 34 (196)**

ఓ అర్జునా! సాష్టాంగ నమస్కారంచేస్తూ, సమయ నియమాలను అనుసరిస్తూ, వినయముతో ప్రశ్నిస్తూ, సేవ చేస్తూ జ్ఞానుల నుంచి జ్ఞానాన్ని తెలుసుకో. తత్వవేత్తలైనా జ్ఞానులు నీకు ఉపదేశిస్తారు.

**ఓం యద్‌జ్ఞాత్వా న పునర్మోహం**
**ఏవం యాస్యసి పాండవ! ।**
**యేన భూతాన్యశేషేణ**
**ద్రక్ష్యస్యాత్మన్యథో మయి ॥**
**35 (197)**

పాండవా! జ్ఞానము కలిగితే తిరిగి మోహము కలగదు. జ్ఞానము చేత సర్వప్రాణులను నీలోనూ, నాలోనూ దర్శించ

గలగుతావు. అట్టి జ్ఞానాన్ని తత్వవేత్తల వలన తెలుసుకో!

**ఓం అపి చేదసి పాపేభ్య:**
**సర్వేభ్య: పాపకృత్తమ: ।**
**సర్వం జ్ఞానప్లవేనైవ**
**వృజినం సంతరిష్యసి ॥**

**36 (198)**

ఓ అర్జునా! ఒకవేళ పాపాత్ములు అందరికంటే కూడా మిక్కిలి పాపాత్ముడవైనా అట్టి పాప సముద్రాన్ని జ్ఞానము అనే తపస్సు చేత తప్పక దాటివేయగలవు.

**ఓం యథైధాంసి సమిద్ధోఽగ్ని:**
**భస్మసాత్కురుతేఽర్జున! ।**

**జ్ఞానాగ్ని స్సర్వకర్మాణి**
**భస్మసాత్కురుతే తథా ॥37 (199)**

ఓ అర్జునా! బాగుగా ప్రజ్వలించే అగ్ని కట్టెలను ఏ విధంగా భస్మం చేస్తుందో ఆ విధముగానే జ్ఞానమనే అగ్ని సర్వకర్మలను భస్మం చేయుచున్నది.

**ఓం న హి జ్ఞానేన సదృశం**
**పవిత్రమిహ విద్యతే ।**
**తత్స్వయం యోగసంసిద్ధ:**
**కాలేనాత్మని విన్దతి ॥ 38 (200)**

ఈ ప్రపంచములో జ్ఞానముతో సమానమైన పవిత్రమైన వస్తువు ఏదీయును లేదు. అట్టి జ్ఞానాన్ని యోగసిద్ధి పొందిన







వాడు ఒకనొక సమయంలో ( ఒక కాలంలో ) తన యందే స్వయముగా అనుభూతిని పొందుతున్నాడు.

**ఓం శ్రద్ధావాన్ లభతే జ్ఞానం**
**తత్పరస్సంయతేన్ద్రియః ।**
**జ్ఞానం లబ్ధ్వా పరాం శాంతిం**
**అచిరేణాధిగచ్ఛతి ॥ 39 (201)**

శ్రద్ధ కలవాడు, తదేక నిష్ఠకలిగిన వాడు, ఇంద్రియములను చక్కగా జయించినవాడు జ్ఞానమును పొందుతాడు. అట్టి మనుజుడు జ్ఞానమును పొందినవాడై అతడు పరమశాంతి ని శీఘ్రంగా పొందుచున్నాడు.

**ఓం అజ్ఞశ్చాశ్రద్ధధానశ్చ**





**సంశయాత్మా వినశ్యతి ।**
**నాయం లోకోఽస్తి న పరో**
**న సుఖం సంశయాత్మన: ॥**

**40 (202)**

జ్ఞానము లేని వాడు, శ్రద్ధా రహితుడు, సంశయ చిత్తుడు వినాశమునే పొందును. సంశయ చిత్తునకు ఇహలోకమున కానీ, పరలోకమున కానీ, సౌఖ్యముకానీ( సుఖము) పొందడు.

**ఓం యోగసన్న్యస్తకర్మాణం**
**జ్ఞానసంఛిన్నసంశయమ్ ।**
**ఆత్మవన్తం న కర్మాణి**







**నిబధ్నన్తి ధనఞ్జయ! ॥ 41 (203)**

ఓ ధనంజయా! నిష్కామ కర్మయోగం చేత కర్మ ఫలములు త్యజించినవాడు జ్ఞానముచే సందేహములు పోగొట్టుకున్న వాడు ఆత్మనిష్ఠ( బ్రహ్మజ్ఞాని) గల వానిని కర్మలు బంధించవు.

**ఓం తస్మాదజ్ఞానసమ్భూతం**
**హృత్స్థం జ్ఞానాసినాత్మన: ।**
**ఛిత్త్వైనం సంశయం యోగం**
**ఆతిష్ఠోత్తిష్ఠ భారత! ॥ 42 (204)**

ఓ అర్జునా! అందువలన అజ్ఞానము చేత హృదయంలో పుట్టిన సంశయాన్ని జ్ఞానమనే ఖడ్గంతో ఛేధించి నిష్కామ కర్మయోగమును ఆచరింపుము. లెమ్ము..

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సుబ్రహ్మావిద్యాయాం,
యోగ శాస్త్రేశ్రీ కృష్ణార్జున సంవాదే జ్ఞానయోగో నామ
చతుర్థోధ్యాయ:



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## ఐదవ అధ్యాయము

## కర్మసన్యాస యోగము ..!

**ఓం సన్న్యాసం కర్మణాం కృష్ణ!**
**పునర్యోగం చ శంససి ।**
**యచ్ఛ్రేయ ఏతయోరేకం**
**తన్మే బ్రూహి సునిశ్చితమ్ ॥**

**1 (205)**

అర్జునుడు చెప్పెను: ఓ కృష్ణా! కర్మ సన్యాసం గురించి చెబుతావు మరియు కర్మ యోగం గూర్చి చెప్తావు. ఈ రెండింటి

లో 'ఏది శ్రేయస్కరం అయినదో ఆ ఒక్కదానిని నిశ్చయించి నా కోసం నిశ్చితంగా చెప్పు!

**ఓం సన్న్యాస: కర్మయోగశ్చ**
**నిశ్శ్రేయసకరావుభౌ ।**
**తయోస్తు కర్మసన్న్యాసాత్**
**కర్మయోగో విశిష్యతే ॥ 2 (206)**

శ్రీ భగవానుడు చెప్పెను: కర్మ త్యాగము, కర్మయోగము అను రెండును మోక్షమును కలుగజేయును. ఈ రెండింటి లో ప్రారంభమున కర్మ త్యాగము కంటే.., కర్మ యోగమే శ్రేష్ఠమైనది.

**ఓం జ్ఞేయస్స నిత్యసన్న్యాసీ**
**యో న ద్వేష్టి న కాంక్షతి ।**





**నిర్ద్వంద్వో హి మహాబాహో!**
**సుఖం బన్ధాత్ప్రముచ్యతే ॥**
**3 (207)**

గొప్ప బాహువులు గల ఓ అర్జునా! ఎవరిని ద్వేషింపని వాడు, దేనిని కోరనువాడు, నిత్య సన్యాసి అని (అంటారు) అనబడును. ద్వంద్వములు లేని వాడు, సులభముగా సంసార బంధం నుండి విముక్తుడు కాగలడు.

**ఓం సాంఖ్యయోగౌ పృథగ్బాలా:**
**ప్రవదన్తి న పణ్డితా: ।**
**ఏకమప్యాస్థితస్సమ్యక్**
**ఉభయోర్విన్దతే ఫలమ్ ॥4 (208)**

జ్ఞానయోగము( సాంఖ్యము ), కర్మయోగము వేరువేరు అని వివేకం లేని  వారు (అవివేకులు) చెబుతారు. పండితులు చెప్పరు. ఈ రెండింటి లో ఒక్కదాని నైనను బాగుగా ఆచరించిన వాడు రెండింటి యొక్క ఫలమును మానవుడు పొందుతాడు.

**ఓం యత్సాంఖ్యై: ప్రాప్యతే స్థానం**
**తద్యోగైరపి గమ్యతే ।**
**ఏకం సాంఖ్యం చ యోగం చ**
**య: పశ్యతి స పశ్యతి ॥5 (209)**

జ్ఞానయోగులచే ఏ స్థానము పొందబడుతుందో.., అది కర్మయోగు ల చేత పొందబడుతోంది.  జ్ఞానయోగమునూ, కర్మయోగమునూ ఒక్కటిగా చూచువాడే నిజంగా చూచు

వాడు అగును( తెలిసిన వాడు అగును ).

**ఓం సన్యాసస్తు మహాబాహో**
**దు:ఖ మాప్తు మయోగత: ।**
**యోగ యుక్తో మునిర్బ్రహ్మ**
**నచిరే ణాది గచ్ఛతి ॥ 6 (210)**

ఓఅర్జునా ! కర్మయోగము లేకుండా సన్యాసం పొందడం కష్టం. కర్మయోగంతో యోగయుక్తుడైన మనన శీలుడు బ్రహ్మమును శీఘ్రంగా పొందుతాడు.

**ఓం యోగయుక్తో విశుద్ధాత్మా**
**విజితాత్మా జితేన్ద్రియ: ।**
**సర్వభూతాత్మ భూతాత్మా**







## కుర్వన్నపి న లిప్యతే ॥ 7 (211)

కర్మయోగము ఆచరించువాడు, పరిశుద్ధమైన హృదయం కలవాడు, లెస్సగా జయించబడిన మనస్సుగల వాడు, ఇంద్రియములను జయించినవాడునూ, సమస్త ప్రాణుల యందు ఉండు తన ఆత్మయూ ఒకటేనని తెలుసుకొనిన వాడు అగు మనుజుడు కర్మలను చేసినను, వాటిచే అంట బడడు.

## ఓం నైవ కించిత్కరోమీతి
## యుక్తో మన్యేత తత్త్వవిత్ ।
## పశ్యన్ శృణ్వన్ స్పృశన్ జిఘ్ర
## న్నశ్నన్ గచ్ఛన్ స్వపన్ శ్వసన్ ॥
## 8 (212)

**ఓం ప్రలపన్ విసృజన్ గృహ్ణన్**
**ఉన్మిషన్నిమిషన్నపి ।**
**ఇంద్రియాణీంద్రియార్థేషు**
**వర్తన్త ఇతి ధారయన్ ॥**

**9 (213)**

పరమార్థ తత్వం తెలిసిన యోగ యుక్తుడు చూచుచున్నను, వినుచున్నను, వాసనచూచున్నను, తినుచున్నను, నడుచు చున్నను, నిద్రించుచున్నను, ఊపిరి విడుచుచున్నను కండ్లను మూయుచున్నను,కండ్లను తెరుచుచున్నను, ఇంద్రియములు వానివాని విషయములందు ప్రవర్తించు చున్నవని నిశ్చయించి న వాడై నేను ఒక్కింతైనను ఏమి యూ చేయడం లేదు అనియే తలంచును.

**ఓం బ్రహ్మణ్యాధాయ కర్మాణి**
**సఙ్గం త్యక్త్వా కరోతి యః ।**
**లిప్యతే న స పాపేన**
**పద్మపత్రమివాంభసా ॥ 10 (214)**

ఎవరు తాను చేయు కర్మలను పరమాత్మకు(భగవానుడికి) సమర్పించి, ఫలాసక్తిని విడిచి చేయుచున్నాడో అట్టి వాడు తామరాకు నీటిచే ఎలా అంటబడదో..,అలాగే పాపం చేత అలా అంటబడకుండా ఉండును.

**ఓం కాయేన మనసా బుద్ధ్యా**
**కేవలై రిన్ద్రియైరపి ।**
**యోగినః కర్మ కుర్వన్తి**

**సఙ్గం త్యక్త్వాఽఽత్మశుద్ధయే ॥**

**11 (215)**

యోగులు చిత్తశుద్ధి కొరకై ఫలాసక్తి విడిచి, శరీరం చేతనూ, మనస్సు చేతనూ, బుద్ధి చేతనూ, అభిమానం లేని వట్టి ఇంద్రియముల చేత కర్మలు చేయుచున్నారు.

**ఓం యుక్తః కర్మఫలం త్యక్త్వా**
**శాన్తిమాప్నోతి నైష్ఠికీమ్ ।**
**అయుక్తః కామకారేణ**
**ఫలే సక్తో నిబధ్యతే ॥ 12 (216)**

యోగయుక్తుడు కర్మఫలాన్ని విడిచి, భగవత్ ప్రాప్తి రూపమైన శాంతిని పొందుతున్నాడు. యోగి కాని వాడు ఫలాపేక్ష ప్రేరణ చేత కర్మఫలంలో చిక్కుకొని బద్ధుడు అవుతున్నాడు.







ఓం సర్వకర్మాణి మనసా
సన్న్యస్యాస్తే సుఖం వశీ ।
నవద్వారే పురే దేహీ
నైవ కుర్వన్న కారయన్ ॥
13 (217)

ఇంద్రియములను వశపరచుకొనిన జీవుడు సమస్త కర్మలను మనస్సు చేత సన్యసించి, 'ఏమీ చేయక, 'ఏదీ చేయించక తొమ్మిది ద్వారాలు కలిగిన శరీరము అనే పట్టణంలో సుఖంగా ఉంటాడు.

ఓం న కర్తృత్వం న కర్మాణి
లోకస్య సృజతి ప్రభుః ।







**న కర్మఫలసంయోగం**
**స్వభావస్తు ప్రవర్తతే ॥14 (218)**

భగవంతుడు జీవులకు కర్తృత్వంగాని, కర్మలుకాని, కర్మ ఫలములతో సంబంధంకానీ కలుగజేయుడు. మరేమనిన ప్రకృతే ఆయా కర్తృత్వాదులను కలుగజేయుచున్నది.

**ఓం నాదత్తే కస్యచిత్పాపం**
**న చైవ సుకృతం విభు: ।**
**అజ్ఞానేనావృతం జ్ఞానం**
**తేన ముహ్యన్తి జన్తవ: ॥**
**15 (219)**

భగవంతుడు ఎవరి పాపపుణ్యాలను గ్రహించడు. జ్ఞానము

అజ్ఞానము చేత కప్పబడి ఉంది. అందుచేత జీవులు మోహాన్ని (భ్రమను) పొందుచున్నారు.

**ఓం జ్ఞానేన తు తదజ్ఞానం**
**యేషాం నాశితమాత్మన: ।**
**తేషామాదిత్యవద్జ్ఞానం**
**ప్రకాశయతి తత్పరమ్ ॥**
**16 (220)**

ఎవరి అజ్ఞానము ఆత్మజ్ఞానం చేత నశిస్తుందో అట్టి వారి జ్ఞానం సూర్యుని వలె ఆ పరబ్రహ్మ స్వరూపమును ప్రకాశవంతం చేస్తుంది (స్వస్వరూప అనుభవం కలుగుతుంది).

**ఓం తద్బుద్ధయ స్తదాత్మాన:**
**తన్నిష్ఠా స్తత్పరాయణా: ।**

**గచ్ఛన్త్యపునరావృత్తిం**
**జ్ఞాననిర్ధూత కల్మషా: ॥**
**17 (221)**

ఆ పరమాత్మయందే బుద్ధి కలవారు, మనస్సు కలవారు, నిష్ఠ కలవారు ఆ పరమాత్మనే పరమ గతిగా భావించువారు జ్ఞానము చేత పాపమును పోగొట్టుకున్న వారు జన్మరహిత మైన మోక్షమును పొందుతారు.

**ఓం విద్యావినయసంపన్నే**
**బ్రాహ్మణే గవి హస్తిని ।**
**శుని చైవ శ్వపాకే చ**
**పణ్డితా స్సమదర్శిన: ॥**
**18 (222)**

విద్యావినయములు కలిగిన బ్రాహ్మణుడి యందు, గోవు యందు, ఏనుగుయందు, కుక్కయందు, కుక్కమాంసం వండుకొని తిను చండాలుడు యందును సమదృష్టి కల వారే జ్ఞానులని చెప్పబడును.

**ఓం ఇహైవ తైర్జితస్సర్గో**
**యేషాం సామ్యే స్థితం మనః ।**
**నిర్దోషం హి సమం బ్రహ్మ**
**తస్మాద్బ్రహ్మణి తే స్థితాః ॥**

**19 (223)**

ఎవరి యొక్క మనస్సు సమభావం నందు మనస్సు కలవారో వారు ఇక్కడే ఈ జన్మలోనే జనన, మరణ, రూప సంసారాన్ని జయిస్తారు. ఎందుకంటే బ్రహ్మము దోషములేనిది.

కాబట్టి వాళ్ళు బ్రహ్మమునందు ఉంటారు.

**ఓం న ప్రహృష్యేత్ప్రియం ప్రాప్య**
**నోద్విజేత్ప్రాప్య చాప్రియమ్ ।**
**స్థిరబుద్ధి రసమ్మూఢో**
**బ్రహ్మవిద్బ్రహ్మణి స్థిత: ॥ 20 (224)**

బ్రహ్మవిధుడు, స్థిరబుద్ధి కలవాడు,మోహం లేని వాడు, బ్రహ్మమునందే నిలకడ కలవాడు ప్రియమైనది లభించిందని పొంగిపోడు( ఇష్టమైన దానిని ). అప్రియమైనది ప్రాప్తించి నప్పుడు క్రుంగిపోడు.

**ఓం బాహ్యస్పర్శేష్వసక్తాత్మా**
**విన్దత్యాత్మని యత్సుఖమ్ ।**







**స బ్రహ్మయోగయుక్తాత్మా**

**సుఖమక్షయ మశ్నుతే ॥ 21 (225)**

బ్రహ్మవిధుడు ప్రాంపచిక( బాహ్య) విషయాల నందు ఆసక్తి లేకుండా ఉంటాడు. ఆత్మయందున్న సుఖాన్ని పొందుతాడు. అది సమాధితో కూడికున్న వాడై అక్షయమైన సుఖమును పొందుతాడు.

**ఓం యే హి సంస్పర్శజా భోగా**

**దు:ఖయోనయ ఏవ తే ।**

**ఆద్యన్తవన్త: కౌన్తేయ!**

**న తేషు రమతే బుధ: ॥22 (226)**

కుంతీ కుమారా! ఇంద్రియాలు విషయాలతో కలిసినప్పుడు కలిగే భోగాలు దుఃఖహేతువులు. అవి అల్పకాలం ఉండు

నవి. వాటికి ఆది, మధ్యము, అంతమూ ఉన్నాయి. కనుకనే పండితుడు వాటియందు రమించడు(ఆసక్తి ఉంచడు)

**ఓం శక్నోతీహైవ యస్సోఢుం**
**ప్రాక్ఛరీరవిమోక్షణాత్ ।**
**కామక్రోధోద్భవం వేగం**
**న యుక్తస్స సుఖీ నర: ॥**

**23 (227)**

ఎవరు శరీరమును విడుచుటకు పూర్వమే ఇచ్చోటనే (ఈ జన్మమునందే) కామక్రోధాల వేగాన్ని ఎవరు అరికట్ట (నియమించ) కలుగుచున్నాడో అతడే యోగియూ, సుఖవంతుడు అగును.

**ఓం యోఽ_న్తస్సుఖోఽ_న్తరారామ:**





**తథాన్తర్జ్యోతిరేవ యః ।**
**స యోగీ బ్రహ్మనిర్వాణం**
**బ్రహ్మభూతోఽధిగచ్ఛతి ॥**

**24 (228)**

ఎవడులోన అట్టి యోగి అంతరాత్మనందే సుఖిస్తాడు. ఆత్మ యందే రమిస్తాడు. క్రీడిస్తాడు. ఆత్మప్రకాశంతో శోభిస్తాడు. బ్రహ్మస్వరూపుడు అవుతాడు. ఆ పరబ్రహ్మ స్వరూపమైన మోక్షాన్ని పొందుతాడు.

**ఓం లభన్తే బ్రహ్మనిర్వాణం**
**ఋషయః క్షీణకల్మషాః ।**
**ఛిన్నద్వైధా యతాత్మానః**







**సర్వభూతహితే రతాః ॥ 25 (229)**

ఋషులు పాపరహితులు, సంశయ రహితులు, ఇంద్రియములను జయించినవాడు, సర్వభూతముల హితము నందు ఆసక్తి కలవారు. వారు పరబ్రహ్మానందాన్ని పొందుతారు.

**ఓం కామక్రోధవియుక్తానాం**
**యతీనాం యతచేతసామ్ ।**
**అభితో బ్రహ్మనిర్వాణం**
**వర్తతే విదితాత్మనామ్ ॥ 26 (230)**

యతిపురుషులు దేహం ఉన్నా..,లేకపోయినా.., మోక్షరూపులే. వారు కామ, క్రోధాల నుంచి విడిపడి పోయారు. మనస్సును స్వాధీనపర్చుకున్నారు. ఆత్మను తెలుసుకున్నారు.







ఓం స్పర్శాన్ కృత్వా బహిర్బాహ్యాం
శ్చక్షుశ్చైవాన్తరే భ్రువో: ।
ప్రాణాపానౌ సమౌ కృత్వా
నాసాభ్యంతరచారిణౌ ॥

**27 (231)**

ఓం యతేన్ద్రియమనోబుద్ధి:
మునిర్మోక్షపరాయణ: ।
విగతేచ్ఛాభయక్రోధో
యస్సదా ముక్త ఏవ స: ॥

**28 (232)**







ఎవడు వెలుపలనున్న శబ్దస్పర్శాది విషయములను వెలుపలకే (బాహ్యములోనే) నెట్టివేసి, లోన ప్రవేశించనీయకుండా చూపును భ్రూమధ్యమున నిలిపి.., ప్రాణాపానవాయువులను సమముచేసి, ఇంద్రియ మనోబుద్ధులను నిగ్రహించి.., కోరిక, భయము, క్రోధములను విడిచిపెట్టి మోక్షమే ప్రధానంగా భావించువాడు సదా (ఎప్పుడూ) ముక్తుడే.

**ఓం భోక్తారం యజ్ఞతపసాం**
**సర్వలోకమహేశ్వరమ్ ।**
**సుహృదం సర్వభూతానాం**
**జ్ఞాత్వా మాం శాంతిమృచ్ఛతి ॥**

**29 (233)**

ఓ అర్జునా! నేను యజ్ఞముల యొక్క, తపస్సులయొక్క

ఫలములను అనుభవించే వాడిని( భోక్తను ). సర్వలోకములకు ఈశ్వరుడను. సమస్త ప్రాణులకు హితుడను (మిత్రుడిని). ఇలా నన్ను తెలుసుకొని మనుజుడు శాంతిని పొందుతున్నాడు.

ఓం ఇతి శ్రీ భగవాన్ గీతాసు ఉపనిషత్సుబ్రహ్మవిద్యాయాం, యోగ శాస్త్రేశ్రీ కృష్ణార్జున సంవాదే కర్మసన్యాస యోగోనామ పంచమోధ్యాయః



ఓం శ్రీకృష్ణ పరబ్రహ్మణే నమః



# శ్రీ భగవాన్ గీత

## ఆరవ అధ్యాయము

## ఆత్మ సంయమ యోగము ..!

ఓం అనాశ్రితః కర్మఫలం
కార్యంకర్మ కరోతి యః ।
స సన్న్యాసీ చ యోగీ చ
న నిరగ్నిర్న చాక్రియః ॥

1 (234)

శ్రీ భగవానుడు చెప్పెను.! ఎవరు చేయవలసిన కర్మలను ఫలాపేక్ష లేకుండా చేయునో అతడే సన్యాసియు , యోగియు అగును. అంతియే కాని అగ్ని హోత్రం వదిలిన వాడు

నీకు విజయమును చేకూర్చునది సత్యము

కాని, కర్మలను వదిలిన వాడు కాని, సన్యాసియు యోగియు ఎన్నటికిని కానేరడు.

**ఓం యం సన్న్యాసమితి ప్రాహు:**
**యోగం తం విద్ధి పాణ్డవ! ।**
**న హ్యసంన్యస్తసంకల్పో**
**యోగీ భవతి కశ్చన ॥ 2 (235)**

ఓ అర్జునా. దేనిని సన్యాసం అని చెప్పుదురో దానినే యోగమని తెలుసుకొనుము సంకల్పమును వదలనివాడు ఎవరును యోగి కాలేరు.

**ఓం ఆరురుక్షోర్మునేర్యోగం**
**కర్మ కారణముచ్యతే ।**







**యోగారూఢస్య తస్యైవ**
**శమ: కారణముచ్యతే ॥3 (236)**

యోగాన్ని సాధించాలి అనే మునికి కర్మే సాధనం. యోగాన్ని చక్కగా సాధించిన వ్యక్తికి సంకల్ప త్యాగమే సాధనం అని చెప్పబడుచున్నది.

**ఓం యదా హి నేన్ద్రియార్థేషు**
**న కర్మస్వనుషజ్జతే ।**
**సర్వసంకల్ప సన్న్యాసీ**
**యోగారూఢస్తదోచ్యతే ॥4 (237)**

ఎప్పుడు శబ్దాది విషయములను, కర్మలందు ఆసక్తి ఉంచడో సమస్త సంకల్పములను, విడిచిపెట్టునో అప్పుడు మనుజుడు యోగారూఢుడని చెప్పబడును.

**ఓం ఉద్ధరేదాత్మనాఽఽత్మానం**
**నాత్మాన మవసాదయేత్ ।**
**ఆత్మైవహ్యాత్మనో బంధు**
**రాత్మైన రిపురాత్మన: ॥ 5 (238)**

తన్ను తానే ఉద్దరించుకొనవలెను. తనను తాను అధోగతిని పాడుచేసుకోకూడదు. (బొంధించకొనకూడదు.) తనకు తానే బంధువు, తనకు తానే శత్రువు.

**ఓం బంధురాత్మా ఽఽత్మనస్తస్య**
**యేనాత్మైవాత్మనా జిత: ।**
**అనాత్మనస్తు శత్రుత్వే**
**వర్తేతాత్మైవ శత్రువత్ ॥ 6 (239)**

ఎవడు తన మనస్సును ఇంద్రియములను జయించిన వాడో వాడే తనకు తాను మిత్రుడు. అలా జయింపలేని వాడు తనకు తానే శత్రువు.

**ఓం జితాత్మనః ప్రశాన్తస్య**
**పరమాత్మా సమాహితః ।**
**శీతోష్ణసుఖదుఃఖేషు**
**తథా మానావమానయోః ॥**

**7 (240)**

మనస్సును జయించిన ప్రశాంత చిత్తుడైన వానికి శీతోష్ణలలో, సుఖ దుఃఖాలలో మరియు మానావమానము నందును. పరమాత్మానుభవం చెక్కుచెదరక యే ఉండును. (పరమాత్మాను అనుభవంలో ఉండును).







**ఓం జ్ఞానవిజ్ఞానతృప్తాత్మా**
**కూటస్థో విజితేన్ద్రియః ।**
**యుక్త ఇత్యుచ్యతే యోగీ**
**సమలోష్టాశ్మకాంచనః ॥ 8 (241)**

శాస్త్రజ్ఞాన, అనుభవజ్ఞానములచే తృప్తి పొందిన (నొందిన) మనస్సు కలవాడును. నిర్వి కారుడును, ఇంద్రియములను లెస్సగా జయించిన వాడును. మట్టిగడ్డ, రాయి, బంగారము అను మూడింటిని ఒకేలాగా (సమముగా) చూచు వాడిని యోగారూఢుడు అంటారు.

**ఓం సుహృన్మిత్రార్యుదాసీన**
**మధ్యస్థద్వేష్యబంధుషు ।**

**సాధుష్వపి చ పాపేషు**

**సమబుద్ధిర్విశిష్యతే ॥ 9 (242)**

ఏది ఆశించక ఉపకారం చేసే వారి యందును, ప్రతిఫలం కోరి మేలు చేయు వారి యందును, శత్రువుల యందును, తటస్థంగా ఉండే వారి యందు, మధ్యవర్తుల యందు, ద్వేషింపతగని వారి యందు, ద్వేషింపదగిన వారియందు. సాధుపురుషుల యందు, పాపాత్ముల యందు సమముగా ఉండు వాడు శ్రేష్ఠుడు.

**ఓం యోగీ యుఞ్జీత సతతం**

**ఆత్మానం రహసి స్థిత: ।**

**ఏకాకీ యతచిత్తాత్మా**

**నిరాశీరపరిగ్రహ: ॥ 10 (243)**







ధ్యానయోగమును, అభ్యసించు యోగి, ఏకాంత ప్రదేశమున ఒంటరిగా ఉండి మనస్సును, దేహమును ఇంద్రియములను స్వాధీనపరుచుకొని ఆశలేని వాడై ఇతరుల నుండి ఏమియు స్వీకరింపక ఎల్లప్పుడు ఆత్మ యందే మనస్సును నెలకొల్ప చుండ వలయును.

**ఓం శుచౌ దేశే ప్రతిష్ఠాప్య**
**స్థిరమాసనమాత్మన: ।**
**నాత్యుచ్ఛ్రితం నాతినీచం**
**చేలాజినకుశోత్తరమ్ ॥ 11 (244)**

**ఓం తత్రైకాగ్రం మన: కృత్వా**
**యత చిత్తేన్ద్రియక్రియ: ।**





# ఉపవిశ్యాసనే యుంజ్యాత్
# యోగమాత్మ విశుద్ధయే ॥

**12 (245)**

పరిశుద్ధమైన చోటు నందు, మిక్కిలి ఎత్తుగా కాకుండా, మరి పొట్టిగా కాకుండా (పీఠ) ఉండే ప్రదేశములో, క్రింద పీఠ ముపైన ధర్భాసనము దానిపై చర్మము(జింక చర్మము లేక పులి చర్మము), దాని పైన వస్త్రము కలదియు, కదలక ఉండు నదియగు ఆసనమును (పీఠం)వేసుకొని దానిపై కూర్చుండి, మనస్సును ఏకాగ్ర పరచి ఇంద్రియ మనో వ్యాపారములను అరికట్టి (స్వాధీనపరచుకొని) అంతః కరణశుద్ధి కొరకు పరమాత్మ ధ్యానం అభ్యసింపవలయును.

**ఓం సమం కాయశిరోగ్రీవం**







**ధారయన్నచలం స్థిరః ।**
**సంప్రేక్ష్య నాసికాగ్రం స్వం**
**దిశశ్చానవలోకయన్ ॥**

**13 (246)**

**ఓం ప్రశాన్తాత్మా విగతభీః**
**బ్రహ్మచారి వ్రతే స్థితః ।**
**మనస్సంయమ్య మచ్చిత్తో**
**యుక్త ఆసీత మత్పరః ॥**

**14 (247)**

ధ్యానం చేయువాడు, శరీరము, శిరస్సు, కంఠము సమముగా (తిన్నగా, నిటారుగా) నిలిపి కదలక స్థిరముగా

ఉన్నవాడై దిక్కులను చూడకుండా నాసికాగ్రమును చూస్తూ, ప్రశాంత హృదయుడై భయములేనివాడై బ్రహ్మచర్య వ్రతాన్ని కలిగి, మనస్సును బాగుగా నిగ్రహించి నా యందు చిత్తము గలవాడై నన్నే పరమగతిగా నమ్మి సమాధి (ధ్యాన) యుక్తుడై ఉండ వలెను.

**ఓం యుఞ్జన్నేవం సదాఽఽత్మానం**
**యోగీ నియతమానసః ।**
**శాంతిం నిర్వాణపరమాం**
**మత్సంస్థామధిగచ్ఛతి ॥15 (248)**

మనస్సును నిగ్రహించిన యోగి నిరంతరము మనస్సును బ్రహ్మము నందే నిలిపి ఉత్కృష్ట మోక్ష రూపమైన పరమానందమైన శాంతిని పొందుచున్నారు.

## ఓం నాత్యశ్నతస్తు యోగోఽస్తి
## న చైకాంతమనశ్నత: ।
## న చాతిస్వప్నశీలస్య
## జాగ్రతో నైవ చార్జున! ॥

**16 (249)**

ఓ అర్జున :– ఈ ధ్యాన యోగము అధికముగా భుజించు (మితి మీరి న)వానికి పూర్తిగా భుజింపనివానికి అలాగే అధిక ముగా నిద్రించువానికి పూర్తిగా నిద్రించక ఎల్లప్పుడు మేల్కొని ఉండు వానికి యోగము కలుగనే కలగదు.

## ఓం యుక్తాహార విహారస్య
## యుక్తచేష్టస్య కర్మసు ।

**యుక్తస్వప్నావబోధస్య**
**యోగో భవతి దుఃఖహా ॥**
**17 (250)**

మితమైన ఆహారం, మిత మైన విహారం కలవాడు, కర్మలందు మితమైన ప్రవర్తన కలవాడును, మితమైన నిద్ర జాగరణము (మెలుకవ) కలవాడును అగు మనజునకు యోగము దుఃఖములను పోగొట్టునదిగా అగుచున్నది.

**ఓం యదా వినియతం చిత్తం**
**ఆత్మన్యేవావతిష్ఠతే ।**
**నిస్పృహస్సర్వకామేభ్యో**
**యుక్త ఇత్యుచ్యతే తదా ॥**
**18 (251)**





ఎప్పుడు చక్కగా నిగ్రహింపబడిన మనస్సు ఆత్మ యందు స్థిరంగా నిలబడగానే ,యోగి సమస్త కోరికల నుండి విముక్తుడు అవుతాడు. యోగమును సాధించిన వాడు అవుతాడు. (సమాధి యుక్తుడని చెప్పబడును)

**ఓం యథా దీపో నివాతస్థో**
**నేఙ్గతే సోపమా స్మృతా ।**
**యోగినో యతచిత్తస్య**
**యుఞ్జతో యోగమాత్మన: ॥**

**19 (252)**

గాలి లేని చోట ఉంచిన దీపం చెలించదు. నిగ్రహింపబడిన చిత్తముతో యోగమును అభ్యసించే యోగి యొక్క మనస్సు కూడ చలించదు. నిశ్చలంగా, స్థిరంగా ఉంటుంది.

**ఓం యత్రోపరమతే చిత్తం**
**నిరుద్ధం యోగసేవయా ।**
**యత్ర చైవాత్మనా ఽ ఽత్మానం**
**పశ్యన్నాత్మని తుష్యతి ॥**

**20 (253)**

యోగాభ్యాసం చేత నిగ్రహింపబడిన మనస్సు ఇక్కడే శాంతిని పొందుతూ ఉంది. శుద్ధి పడిన మనస్సు చేత, ఆత్మను ఆత్మయందే దర్శిస్తూ యోగి ఆనందాన్ని పొంద టం కూడా జరుగు తుంది.

**ఓం సుఖమాత్యన్తికం యత్తద్**
**బుద్ధిగ్రాహ్య మతీన్ద్రియమ్ ।**





**వేత్తి యత్ర న చైవాయం**
**స్థితశ్చలతి తత్త్వత: ॥ 21 (254)**

సుఖం ఇంద్రియాలకు గోచరం కాదు. బుద్ధి చేతనే గ్రహింప బడుతుంది. ఈ సుఖం అంతము లేనిది. ఆత్మ స్వరూపంలో స్థిరపడిన యోగి ఆత్మానుభూతి నుండి చెలించడు.(కదలడు)

**ఓం యం లబ్ధ్వా చాపరం లాభం**
**మన్యతే నాధికం తత: ।**
**యస్మిన్ స్థితో న దు:ఖేన**
**గురుణాపి విచాల్యతే ॥**
**22 (255)**

ఆత్మ లాభాన్ని(సుఖాన్ని) పొందిన యోగి అంతకు మించి

న లాభం మరొకటి ఉంటుందని భావించడు. ఎంత గొప్ప దుఃఖమైన ఆత్మ విధునుని కలత పెట్టలేదు.

**ఓం తం విద్యాద్దు:ఖసంయోగ**
**వియోగం యోగసంజ్ఞితమ్**
**స నిశ్చయేన యోక్తవ్యో**
**యోగో౽నిర్విణ్ణచేతసా ॥**

**23 (256)**

ఓ అర్జునా! దుఃఖ సంబంధం నుండి విడిపోవడమే యోగమని తెలుసుకో! అట్టి యోగాన్ని విసుగు లేకుండా నిశ్చయమైన, నిశ్చల బుద్ధితో ఆచరించాలి.

**ఓం సంకల్పప్రభవాన్ కామాన్**







త్యక్త్వా సర్వానశేషత: ।
మనసై వేన్ద్రియగ్రామం
వినియమ్య సమన్తత: ॥
24 (257)

ఓం శనైశ్శనైరుపరమేద్
బుద్ధ్యా ధృతిగృహీతయా ।
ఆత్మసంస్థం మన: కృత్వా
న కించిదపి చిన్తయేత్ ॥
25 (258)

సంకల్పం వలన కలిగిన కోరికలను సంపూర్తిగా విడిచిపెట్టి మనస్సు చేత, ఇంద్రియములను నలు ప్రక్కల నుండి(అని

వైపుల నుండి) మనస్సు చేత నిగ్రహించి ధైర్యముతో కూడిన బుద్ధి చేత మెల్లమెల్లగా బాహ్యప్రపంచం నుండి ఆ మనస్సును మరలించి అంతరంగమున విశ్రాంతి పొందవలయును. (ఉపరతిని పొందవలయును మరియు మనస్సును ఆత్మ యందు స్థాపించి ఇతరమగు దేనిని కూడా చింతించకుండా ఉండవలయును).

**ఓం యతో యతో నిశ్చరతి**
**మనశ్చఞ్చల మస్థిరమ్ ।**
**తతస్తతో నియమ్యైతత్**
**ఆత్మన్యేవ వశం నయేత్ ॥**

**26 (259)**

అర్జునా ! మనస్సు చపల స్వభావం కలది. నిలుకడ లేనిది

గా ఉంటుంది. మనస్సు ఎక్కడెక్కడో తిరుగుతూ ఉంటుంది. అక్కడక్కడ నుండి దానిని మరలించి ఆత్మ యందే స్థాపితం చేయవలయును. ఆత్మకు అధీనముగా నొనర్పవలయును.

**ఓం ప్రశాంతమనసం హ్యేనం**
**యోగినం సుఖముత్తమమ్ ।**
**ఉపైతి శాంతరజసం**
**బ్రహ్మభూతమకల్మషమ్ ॥**

**27 (260)**

ఓ అర్జునా! ప్రశాంత చిత్తుడును, క్రామక్రోధాది రజోగుణ వికారములు లేని వాడును, బ్రహ్మ రూపమును పొందిన వాడును, దోషము లేని వాడును, ఈ ధ్యాన యోగిని సర్వోత్త మమగు సుఖము( ఆత్మానందం) పొందుచున్నది కదా!







అట్లు పొందుట శాస్త్ర ప్రసిద్ధం అని భావం.

**ఓం యుఞ్జన్నేవం సదాత్మానం**
**యోగీ విగతకల్మషః ।**
**సుఖేన బ్రహ్మసంస్పర్శం**
**అత్యన్తం సుఖమశ్నుతే ॥**

**28 (261)**

ఓ పార్థ :- యోగి దోష రహితుడు. నిరంతరం మనస్సును ఆత్మ యందే ఉంచుతాడు.అతడు బ్రహ్మను భూతిని సులభముగా (అనాయాసముగా) పొందుతాడు. పరమ సుఖాన్ని అనుభవిస్తాడు.

**ఓం సర్వభూతస్థ మాత్మానం**
**సర్వభూతాని చాత్మని ।**







**ఈక్షతే యోగయుక్తాత్మా**

**సర్వత్ర సమదర్శన: ॥ 29 (262)**

యోగ సిద్ధుడు తనను సర్వ భూతముల యందును సర్వభూత ములను తన యందును దర్శిస్తాడు. అంతటా అతనికి పరబ్రహ్మ దర్శనమే.

**ఓం యో మాం పశ్యతి సర్వత్ర**

**సర్వం చ మయి పశ్యతి ।**

**తస్యాహం న ప్రణశ్యామి**

**స చ మే న ప్రణశ్యతి ॥**

**30 (263)**

ఓ అర్జునా! ఎవడు సమస్త భూతములందును నన్ను చూచు

చున్నాడో మరియు నాయందును సమస్త భూతములను చూచు చున్నాడో అట్టి వానికి నేను కనబడకపోను. నాకు అతడు కనబడకపోడు.(కనబడతాడు)

**ఓం సర్వభూతస్థితం యో మాం**
**భజత్యేకత్వమాస్థిత: ।**
**సర్వథా వర్తమానోఽపి**
**స యోగీ మయి వర్తతే ॥**

**31 (264)**

అర్జునా ! :- సర్వ భూతములలో ఉన్న నన్ను అబేద బుద్ధి కలిగి సేవించే యోగి ఏ విధంగా ప్రవర్తిస్తూ ఉండినా నాలోనే ఉంటాడు.(సమాధిలోనే ఉంటాడు)

**ఓం ఆత్మౌపమ్యేన సర్వత్ర**





**సమం పశ్యతి యోఽర్జున! ।**
**సుఖం వా యది వా దు:ఖం**
**స యోగీ పరమో మత: ॥**

**32 (265)**

ఓ అర్జునా!:- సర్వ ప్రాణుల సుఖములు గాని, దుఃఖములుగాని, తనతో పోల్చుకొని తన వలె సమానముగా చూచు వాడు శ్రేష్టమైన యోగి. అట్టి యోగి నాకు ఇష్టమైన వాడు (శ్రేష్ఠుడు).

**ఓం యోఽయం యోగస్త్వయా ప్రోక్త:**
**సామ్యేన మధుసూదన! ।**
**ఏతస్యాహం న పశ్యామి**

**చంచలత్వాత్ స్థితిం స్థిరామ్ ॥**

**33 (266)**

ఓ మధుసూదనా! కృష్ణా! సమత్వ రూపమైన యోగాన్ని నువ్వు ఉపదేశించావు. కాని మనస్సు చంచలమైనది. కావడం చేత అది స్థిరంగా ఉంటుందని నేను అనుకోవడం లేదు.

**ఓం చఞ్చలం హి మన: కృష్ణ!**
**ప్రమాథి బలవద్దృఢమ్ ।**
**తస్యాహం నిగ్రహం మన్యే**
**వాయోరివ సుదుష్కరమ్ ॥**

**34 (267)**

కృష్ణా! మనస్సు చెంచలమైనది. పీడించే స్వభావం కలది. బలవంతమైనది. దృఢమైనది. దానిని నిరోధించడం చాలా







కష్టంగా ఉంది. గాలిని బంధించినట్లే ఉంది. మిగుల కష్ట సాధ్యమైనదని నేను అనుకొనుచున్నాను.

**ఓం అసంశయం మహాబాహో!**
**మనో దుర్నిగ్రహం చలమ్ ।**
**అభ్యాసేన తు కౌన్తేయ!**
**వైరాగ్యేణ చ గృహ్యతే ॥**

**35 (268)**

శ్రీ భగవానుడు చెప్పెను. గొప్ప బాహువులు గల ఓ అర్జునా మనస్సును నిగ్రహించుట కష్టమే మరియు మనస్సు చంచలమైనదే. ఇక్కడ ఎలాంటి సంశయము లేదు. అయిననూ అభ్యాసం చేతను, వైరాగ్యం చేతను మనస్సు నిగ్రహింపబడుతుంది.







**ఓం అసంయతాత్మనా యోగో**
**దుష్ప్రాప ఇతి మే మతి: ।**
**వశ్యాత్మనా తు యతతా**
**శక్యో ఽ వాప్తుముపాయత: ॥**

**36 (269)**

మనస్సును నిగ్రహింపలేని వాడు యోగమును పొందలేడు. అని నా అభిప్రాయము. మనస్సు స్వాధీనమైన వాడు ఉపాయము చేత యోగాన్ని పొందుతాడు.

**ఓం అయతిశ్శ్రద్ధయోపేతో**
**యోగాచ్చలితమానస: ।**
**అప్రాప్య యోగసంసిద్ధిం**







**కాం గతిం కృష్ణ! గచ్ఛతి ॥**

**37 (270)**

అర్జునా! అర్జునుడు అడిగెను. ఓ కృష్ణా! శ్రద్ధ ఉన్నా మనో నిగ్రహం లేని వాడు యోగ సిద్ధిని పొందలేడు కదా! మరి అతని గతి ఏమిటి?

**ఓం కచ్చిన్నోభయవిభ్రష్ట:**
**ఛిన్నాభ్రమివ నశ్యతి ।**
**అప్రతిష్ఠో మహాబాహో ।**
**విమూఢో బ్రహ్మణ: పథి ॥**

**38 (271)**

గొప్ప బాహువులు గల ఓ కృష్ణా! బ్రహ్మ మార్గమున స్థిరత్వం లేని వాడు అగు మూఢుడు ఇహపరముల రెండింటికి

ని చెడినవాడై చెదిరిన మేఘము వలె నశించిపోడా ఏమి, అతని గతి ఏమి?

**ఓం ఏతన్మే సంశయం కృష్ణ!**
**ఛేత్తుమర్హస్యశేషత: ।**
**త్వదన్య స్సంశయస్యాస్య**
**ఛేత్తా న హ్యుపపద్యతే ॥**

**39 (272)**

ఓ కృష్ణా! ఈ నా సందేహాన్ని పూర్తిగా తొలగించుటకు మీరే తగుదురు. (సమర్థులు) మీరు తప్ప మరొకరెవరునూ తొలగింప చేయలేరు.

**ఓం పార్థ! నైవేహ నాముత్ర**
**వినాశస్తస్య విద్యతే ।**

**న హి కల్యాణకృత్కశ్చిత్**

**దుర్గతిం తాత గచ్ఛతి ॥**

**40 (273)**

శ్రీ భగవానుడు పలికెను. ఓ అర్జునా !:- నువ్వు చెబుతున్న యోగ భ్రష్టుడికి ఈ లోకములో పరలోకంలో వినాశము కలగనే కలగదు. నాయనా! మంచి కార్యములు చేయు వాడు ఎవ్వడును దుర్గతిని పొందడు కదా!

**ఓం ప్రాప్య పుణ్యకృతాం లోకాన్**

**ఉషిత్వా శాశ్వతీ స్సమాః ।**

**శుచీనాం శ్రీమతాం గేహే**

**యోగభ్రష్టో ౽భిజాయతే ॥**

**41 (274)**

అర్జునా! యోగ భ్రష్టుడు మరణించిన తరువాత పుణ్యాత్ములు ఉండే లోకాలకు పోతాడు. కొన్ని సంవత్సరములు అక్కడే ఉంటాడు. ఆతరువాత పవిత్రుడైన శ్రీమంతుల ఇంటిలో (గృహములో) పుట్టుచున్నాడు.

**ఓం అథవా యోగినామేవ**
**కులే భవతి ధీమతామ్ ।**
**ఏతద్ధి దుర్లభతరం**
**లోకే జన్మ యదీదృశమ్ ॥**

**42 (275)**

ఓ అర్జునా! యోగ భ్రష్టుడు జ్ఞానవంతులగు యోగుల యొక్క వంశమందే జన్మించుచున్నాడు. ఈ ప్రకారమగు జన్మము ఈ లోకమున మహా దుర్లభమైనది కదా!







**ఓం తత్ర తం బుద్ధిసంయోగం**
**లభతే పౌర్వదైహికమ్ ।**
**యతతే చ తతో భూయః**
**సంసిద్ధౌ కురునందన! ॥**

**43 (276)**

కురునందనా! అర్జునా! ధీమంతులు యోగుల మధ్య జన్మించిన యోగ భ్రష్టుడు పూర్వ జన్మకు సంబంధించిన బుద్ధితో సంపర్కాన్ని (సంస్కారాన్ని) పొందుతాడు.ఆ తరువాత సంపూర్ణ యోగ సిద్ధికై మరల తీవ్రతరంగా ప్రయత్నము చేస్తూ ఉంటాడు.

**ఓం పూర్వాభ్యాసేన తేనైవ**
**హ్రియతే హ్యవశోఽపి సః ।**

## జిజ్ఞాసురపి యోగస్య
## శబ్దబ్రహ్మాతివర్తతే ॥ 44 (277)

అర్జునా! యోగ భ్రష్టుడు యోగాభ్యాసమునకు తానుగా మొదట నిశ్చయింపకున్నను పూర్వ జన్మమము నందలి అభ్యాస బలముచే యోగము వైపునకే లాగబడుతున్నాడు. (ఈడ్వబడుచున్నాడు) యోగాన్ని తెలుసుకోవాలనే కోరిక కల వాడు కూడా వేదములోని కర్మ మార్గాన్ని దాటిపోవు చున్నాడు.

## ఓం ప్రయత్నాద్యతమానస్తు
## యోగీ సంశుద్ధకిల్బిషః ।
## అనేక జన్మసంసిద్ధః







## తతో యాతి పరాం గతిమ్ ॥

**45 (278)**

పట్టుదల కలిగి ప్రయత్నం చేసే యోగి, పాపాలన్ని పోగొట్టు కుంటాడు. అనేక జన్మలలో అభ్యసించిన యోగ ఫలితంగా యోగ సిద్ధిని పొందుతాడు. ఆ తరువాత సర్వోత్కృష్టమైన మోక్ష గతిని పొందుతాడు.

## ఓం తపస్విభ్యోఽధికో యోగీ
## జ్ఞానిభ్యోఽపి మతోఽధికః ।
## కర్మిభ్యశ్చాధికో యోగీ
## తస్మాద్యోగీ భవార్జున! ॥

**46 (279)**

అర్జునా! తపస్సు చేసే వారి అందరి కంటే యోగి శ్రేష్టుడు.





శాస్త్ర జ్ఞానం గల వారందరి కంటే గొప్పవాడు. కర్మలు చేసే వారందరి కంటే ఉత్తముడు కాబట్టి అర్జునా! నీవు యోగివి కా!

**ఓం యోగినామపి సర్వేషాం**
**మద్గతేనాన్తరాత్మనా ।**
**శ్రద్ధావాన్భజతే యో మాం**
**స మే యుక్తతమో మత: ॥**

**47 (280)**

ఓ అర్జునా! యోగులందరిలోను నా యందు మనస్సు నిలిపి శ్రద్ధతో నన్ను ధ్యానించుచున్నాడో అట్టి వాడు సర్వ శ్రేష్టుడని నా అభిప్రాయము.

ఓం ఇతి శ్రీభగవాన్ గీతాసు, ఉపనిషత్సు, బ్రహ్మవిద్యా
యాం యోగశాస్త్రేశ్రీకృష్ణార్జునసంవాదే ఆత్మసంయమ
యోగో నామ షష్ఠో ధ్యాయః ॥